


# ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

సంపుటి: 01 | సంచిక: 353 | హైదరాబాద్ | మంగళవారం | 10-06-2025 | పేజీలు: 08


# జస్ట్ 40 మినిట్స్.. హరీష్‌రావు చాప్టర్ క్లోజ్!

- కాళేశ్వరం కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానం ఇచ్చాం
- ఆధారాలతో సహా అన్ని కమిషన్ ముందు పెట్టాం
- తుమ్మిడిహెట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని అడిగారు : హరీష్ రావు



**హైదరాబాద్ జూన్ 09(ప్రజాక్షేత్రం):**

కాళేశ్వరం కమిషన్ ముందు హరీష్‌రావు విచారణ ముగిసింది. సుమారు 40 నిమిషాలపాటు కమిషన్ చైర్మన్ ప్రశ్నించారు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్నిరోజులు పని చేశారు? ఆనాటి మంత్రుల సబ్ కమిటీలో ఏం చర్చించారు? ఏ నిబంధనల కింద కార్పొరేషన్ ఏర్పాటు చేశారు ? ఏ ప్రాతిపదికన, ఏ షరతులతో, ఎలాంటి గ్యారెంటీలతో లక్ష కోట్లకు పైగా నిధులను తీసుకొచ్చారు? కాళేశ్వరం కార్పొరేషన్ కింద తీసుకొచ్చిన నిధులను పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టుకు ఎందుకు మళ్లించాల్సి వచ్చిందనే ప్రశ్నలను కమిషన్ సంధించినట్టు సమాచారం. కాళేశ్వరం డిజైన్లను ఎందుకు మార్చారు? అన్నారం, సుందిళ్ల లొకేషన్లు మార్చడంపై ఏమైనా చర్యలు తీసుకున్నారా? ప్రాజెక్టుల లొకేషన్లు మార్చే అధికారం హైపవర్ కమిటీకి ఉందా? కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటుకు కారణమేంటి? కార్పొరేషన్ ద్వారా తీసుకున్న రుణాల తిరిగి ఎలా చెల్లించాలనుకున్నారు? కాళేశ్వరం కార్పొరేషన్ ద్వారా రెవెన్యూ జనరేట్ అయిందా? నిర్మాణ సంస్థలకు స్థలాలు ఎందుకు ఆలస్యంగా ఇచ్చారు? మేడిగడ్డ నుంచి మిడ్ మానేరుకు డైరెక్ట్‌గా నీళ్లు ఇవ్వొచ్చని ఎక్స్‌పర్ట్ కమిటీ చెప్పిందా? బ్యారేజీలలో నీళ్లను స్టోరేజ్ చేశారా? కాళేశ్వరం ద్వారా ఎన్ని TMCల నీళ్లు నిల్వ చేశారు? బ్యారేజీల్లో ఫుల్ లెవెల్ ట్యాంక్ వరకు నీళ్లు నిల్వ చేశారా ? బ్యారేజీల్లో నీళ్లు నింపమని ప్రభుత్వం ఆదేశించిందా? ఇలా అనేక ప్రశ్నలతో హరీష్‌రావును కమిషన్ ఉక్కిరిబిక్కిరి చేసినట్టు తెలుస్తోంది. విచారణ ప్రారంభ సమయంలో అంతా నిజమే చెబుతాను, అబద్ధం చెప్పను అంటూ

మిగతా 2వ పేజీలో..



## రాహుల్, రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు!

- సీఎం రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు
- రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు
- నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు
- నాంపల్లి బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియా సమావేశం

2

## ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి..



2

- ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై కలెక్టర్లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్
- అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి
- కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం
- కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు!



## గౌడ్ల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుంది..

- 40 లక్షల తాటి మొక్కలు సిద్ధం!
- ప్రభుత్వం గౌడ్ల సంక్షేమం కోసం పని చేస్తుంది
- వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం

2

ఈ నెలలోనే తల్లికి వందనం,

## అన్నదాత సుఖీభవ..



6

- ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ
- ఆగస్ట్ 15న మహిళలకు అందుబాటులోకి ఉచిత బస్
- ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి

## ఆర్టీసీ ప్రయాణికులకు భారీ షాక్..



- గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు పెంచిన ఆర్టీసీ
- బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ
- నేటి నుంచి అమల్లోకి కొత్త బస్‌పాస్ ధరలు
- 20 శాతం పైగా బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ

2



## విచారణ అనంతరం ఫామ్‌హౌస్‌కు హరీష్ రావు..

- కేసీఆర్‌తో భేటీ!
- కాళేశ్వరం కమిషన్ విచారణ
- ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు హరీష్ రావు
- ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో కేసీఆర్‌తో హరీష్ రావు భేటీ

**హైదరాబాద్ జూన్ 09(ప్రజాక్షేత్రం):**

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌లో తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్‌తో మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు భేటీ అయ్యారు. కాళేశ్వరం కమిషన్ విచారణ అనంతరం నేరుగా ఎర్రవల్లి వ్యవసాయ క్షేత్రంకు వెళ్లిన హరీష్ రావు.. కేసీఆర్‌ను కలిశారు. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలు, హరీష్ రావు ఇచ్చిన సమాధానాలపై కేసీఆర్ ఆరా తీసినట్లు సమాచారం. ఎల్లుండి కాళేశ్వరం కమిషన్ ఎదుట విచారణకు కేసీఆర్ హాజరుకానున్న విషయం తెలిసిందే. ఈ సమావేశానికి మాజీ మంత్రి కేటీఆర్ కూడా హాజరైనట్టు సమాచారం. మరోవైపు మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డిలు సైతం

మిగతా 2వ పేజీలో..

## సిట్ ఆఫీసుకు ప్రభాకర్ రావు..



- అధికారుల ప్రశ్నల వర్షం..!
- జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి చేరుకున్న ప్రభాకర్ రావు
- నిన్న రాత్రి అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రభాకర్ రావు
- ప్రభాకర్ రావును ప్రశ్నించేందుకు సిద్ధమైన సిట్ అధికారులు

2



## ఆర్టీసీ ప్రయాణికులకు భారీ షాక్..

- గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు పెంచిన ఆర్టీసీ
- బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ
- నేటి నుంచి అమల్లోకి కొత్త బస్‌పాస్ ధరలు
- 20 శాతం పైగా బస్ పాస్ రేట్లు పెంచిన తెలంగాణ ఆర్టీసీ

ప్రజాక్షేత్రం, హైదరాబాద్:

తెలంగాణలో ప్రజలకు మరోసారి ఆర్డినరీ వాహన రవాణా రంగంలో ఖర్చు భారమైంది. రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (RTC) బస్ పాస్ రేట్లను భారీగా పెంచింది. కొత్త బస్ పాస్ ధరలు ఈరోజు నుంచి అమల్లోకి వచ్చాయి. ఈ ధరల పెంపు ప్రభావం సాధారణ ప్రయాణికులతో పాటు విద్యార్థులపై కూడా తీవ్రంగా పడనుంది. ఆర్టీసీ తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం, పాస్ చార్జీలను సగటున 20 శాతం లేదా అంతకంటే ఎక్కువగా పెంచినట్టు తెలుస్తోంది.

పెరిగిన పాస్ చార్జీలు ప్రకారం.. గతంలో రూ.1,150 ఉన్న ఆర్డినరీ పాస్, ఇప్పుడు రూ.1,400కి పెరిగింది. రూ.1,300గా ఉన్న మెట్రో ఎక్స్‌ప్రెస్ పాస్, ప్రస్తుతం రూ.1,600కి పెరిగింది. అలాగే రూ.1,450గా ఉన్న మెట్రో డీలక్స్ పాస్, ఇప్పుడు రూ.1,800గా అమలులోకి వచ్చింది. గ్రేటర్ హైదరాబాద్, గ్రీన్ మెట్రో ఏసీ పాస్ ధరలు కూడా గణనీయంగా పెరిగినట్టు అధికారిక సమాచారం.

ఈ పెంపుతో సామాన్య ప్రజానీకానికి రవాణా ఖర్చులు అధికమవుతాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులు, ఉద్యోగులు, రోజూ బస్సుల్లో ప్రయాణించే వారు ఇప్పటికే పెరిగిన ధరలతో సతమతమవుతున్నారు. మరింతగా ప్రభుత్వ వివరణ కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారు.



## గౌడ్‌ల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తుంది..

- ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది
- వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం
- పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి
- గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా

ప్రజాక్షేత్రం, హైదరాబాద్:

గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్‌కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.

మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మీ నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటుంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు.

'ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు.

## విచారణ అనంతరం
## ఫామ్‌హౌస్‌కు హరీష్ రావు..

మొదటిపేజీ తరువాయి

ఎర్రవల్లి ఫామ్‌హౌస్‌కు వెళ్లి కేసీఆర్‌తో సమావేశం అయ్యారు.

నేడు కాళేశ్వరం కమిషన్ ముందు ఎమ్మెల్యే హరీశ్‌రావు విచారణ ముగిసింది. 40 నిమిషాల పాటు విచారణ జరగగా.. కమిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన ప్రశ్నలకు హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కమిషన్ మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి దానికి హరీశ్ రావు సమాధానం ఇచ్చారు. కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై ప్రధానంగా కమిషన్ ప్రశ్నల వర్షం కురిపించినట్లు తెలుస్తోంది. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్ రావు చూపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించిన విచారణలో జూన్ 11న కేసీఆర్ కమిషన్ ముందు హాజరుకానున్నారు. ప్రాజెక్టు ఆరంభం నుంచి తీసుకున్న నిర్ణయాలు, అంచనాలు, అనుబంధ అభివృద్ధి అంశాలపై పూర్తి వివరాలతో సమాధానం ఇచ్చేందుకు కేసీఆర్ సిద్ధంగా ఉన్నట్టు తెలుస్తోంది.



# ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి..

- కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు!
- ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై కలెక్టర్లతో మంత్రి సీతక్క వీడియో కాన్ఫరెన్స్
- అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి
- కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం
- ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండాలి

ప్రజాక్షేత్రం, హైదరాబాద్:



అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్ రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలుదివ్యాంగులువయోధిక మహిళా సంఘాల ఏర్పాటు, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ప్లాంట్లు ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ప్లాంట్ల పనులు ప్రారంభించాలి' అని అన్నారు.

'22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు పనులు పూర్తయ్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు, ప్లే స్కూల్లకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు.

'అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.



## సిట్ ఆఫీసుకు
## ప్రభాకర్ రావు..

- అధికారుల ప్రశ్నల వర్షం..!
- జూబ్లీహిల్స్ సిట్ కార్యాలయానికి చేరుకున్న ప్రభాకర్ రావు
- నిన్న రాత్రి అమెరికా నుంచి హైదరాబాద్ వచ్చిన ప్రభాకర్ రావు
- ప్రభాకర్ రావును ప్రశ్నించేందుకు సిద్ధమైన సిట్ అధికారులు

ప్రజాక్షేత్రం, హైదరాబాద్:

తెలంగాణలో సంచలనం రేపిన ఫోన్ ట్యాపింగ్ కేసు మరోసారి హాట్ టాపిక్‌గా మారింది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా భావిస్తున్న మాజీ ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్‌లోని ప్రత్యేక విచారణ బృందం (SIT) ఎదుట సోమవారం హాజరయ్యారు. గత ప్రభుత్వంలో ఆయన ఎస్ఐబీ చీఫ్‌గా ఉన్న సమయంలో అనేకమంది ప్రముఖుల ఫోన్‌లు ట్యాప్ చేసినట్టు ఆరోపణలున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో ప్రభాకర్ రావు నుండి కీలక సమాచారం వెలుగులోకి వచ్చే అవకాశం ఉందని SIT భావిస్తోంది. రాజకీయ నాయకులు, సినీ ప్రముఖులు, న్యాయమూర్తులు, జర్నలిస్టుల ఫోన్లను ట్యాప్ చేసిన విషయంపై, అలాగే గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రతిపక్షాలకు ఆర్థికంగా సహాయపడినవారిపై నిఘా పెట్టిన కోణంలో SIT ప్రశ్నలు సంధించనుంది.

ప్రభాకర్ రావు ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో దుబాయ్ ద్వారా హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్‌పోర్టుకు చేరుకున్నారు. అప్పటికే అతనిపై లుక్ ఔట్ సర్క్యులర్ అమలులో ఉండటంతో, ఇమ్మిగ్రేషన్ అధికారులు ఆయన వద్ద ఉన్న సుప్రీం కోర్టు ఆదేశాల ప్రతులు, వన్ టైం ఎంట్రీకు సంబంధించిన ఎమర్జెన్సీ సర్టిఫికేట్ తదితర పత్రాలను పరిశీలించారు. ఈ సమాచారం వెంటనే కేసు దర్యాప్తు బాధ్యత వహిస్తున్న జూబ్లీహిల్స్ ఏసీపీ వెంకటగిరికి చేరింది. సోమవారం ఉదయం 10 గంటలకి ప్రభాకర్ రావు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్ లోని SIT కార్యాలయానికి హాజరయ్యారు. వెస్ట్ జోన్ డీసీపీ విజయ్ కుమార్ నేతృత్వంలో ఐదుగురు సభ్యుల ప్రత్యేక బృందం ఆయనను ప్రశ్నిస్తోంది. ఈ విచారణలో ప్రభాకర్ రావు ఎలాంటి వెల్లడి చేస్తారన్నది ఇప్పుడు రాజకీయ, పోలీస్ వర్గాల్లో ఆసక్తిగా మారింది.

## రాహుల్, రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు!

- సీఎం రేవంత్ మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు
- రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు
- నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు
- నాంపల్లి బీజేపీ కార్యాలయంలో లక్ష్మణ్ మీడియా సమావేశం

ప్రజాక్షేత్రం, హైదరాబాద్:

లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే..తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. నేడు నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ పాల్గొన్నారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు పెట్టారు. తెలంగాణ నుండి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారు' అని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.



# జస్ట్ 40 మినిట్స్.. హరీష్‌రావు చాప్టర్ క్లోజ్!

మొదటిపేజీ తరువాయి

హరీష్ రావుతో జస్టిస్ ఘోష్ కమిషన్ ప్రతిజ్ఞ చేయించారు. హరీష్ రావును 40 నిమిషాల పాటు 20 ప్రశ్నలు అడిగారు.

**హరీష్ రావు ఏం చెప్పారంటే..**

తమ్మిడి హట్టి నుండి మేడిగడ్డకు బ్యారేజ్ ను ఎందుకు మార్చారు అనేదానిపై చాలాసేపు చర్చ జరిగిందని విచారణ అనంతరం హరీష్ రావు చెప్పారు. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదు కాబట్టే తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చామని చెప్పానన్నారు. CWC, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగిందని అన్నారు. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లివ్వాలంటే రిజర్వాయర్ల సంఖ్య పెంచాలన్న CWC సూచనల మేరకే.. బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచామని చెప్పారు. మేడిగడ్డ నిర్మాణ నిర్ణయం ఒక్కరిదే కాదని.. దీనిపై మంత్రులు అనేకసార్లు భేటీ అయ్యారని హరీశ్‌రావు కమిషన్ దృష్టికి తీసుకెళ్లారు. వ్యాప్కోస్ సంస్థ నివేదికల ఆధారంగా... మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలు నిర్మించామని హరీష్‌రావు సమాధానమిచ్చారు. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని చెప్పుకొచ్చారు. లోన్స్ కోసమే కార్పొరేషన్‌ను ఏర్పాటు చేశామని.. నీళ్లను అమ్మి రీపేమెంట్ చేయాలనుకున్నామని చెప్పారు. బ్యారేజీల్లో నీళ్లు నింపమని ప్రభుత్వం ఆదేశాలిచ్చిందా? అని కమిషన్ అడిగితే.. అది ఇంజనీర్లు చూసుకోవాల్సిన అంశమని, ప్రభుత్వానికి సంబంధం లేదని చెప్పినట్టు హరీశ్ రావు తెలిపారు.

**హరీష్‌రావే కీలకం..**

కాళేశ్వరం కమిషన్ ముందు హాజరవడానికి ముందు మాజీ నీటిపారుదల శాఖ మంత్రి హరీష్ రావు సుదీర్ఘంగా కసరత్తు చేశారు. ఫాంహౌజ్‌లో కేసీఆర్‌తో పలు దఫాలుగా చర్చలు జరిపారు. లీగల్ టీమ్‌తో, ఇరిగేషన్ నిపుణులతో మాట్లాడారు. ఆనాటి కాళేశ్వరం ఫైల్స్ అన్నీ మరోసారి తిరగేశారు. పక్కా కసరత్తుతో కమిషన్ ఎంక్వైరీకి అటెండ్ అయ్యారు హరీష్‌రావు. అయితే, కాళేశ్వరం ప్రాజెక్ట్ రూపకర్తల్లో కేసీఆర్ తర్వాత హరీష్‌రావులే కీలకం. మేడిగడ్డ కూలడంలోనూ వాళ్లిద్దరే బాధ్యత వహించాలని అంటున్నారు. అందుకే, కమిషన్ ముందు హరీష్ హాజరవడం రాజకీయంగాను ఉత్కంఠ క్రియేట్ చేసింది.

**హరీష్‌రావు ఏం చెప్పారు?**

హరీష్‌రావును....సుదీర్ఘంగా విచారిస్తారని.. గంటల తరబడి ఎంక్వైరీ నడుస్తుందని చాలామంది భావించారు. అలాంటిది 45 నిమిషాల్లోనే విచారణ ముగియడం ఆసక్తికరంగా మారింది. ముందే ప్రిపేర్ అయి రావడంతో.. కమిషన్ ప్రశ్నలన్నిటికీ హరీష్ గడగడా సమాధానాలు చెప్పేశారా? అసలు కింగ్ పిన్ కేసీఆరేనని.. తనకేమీ తెలీదని అన్నారా? కేసీఆర్‌ను ఇరికించేశారా? లేదంటే, గులాబీ బాస్‌కు ఏం సంబంధం లేదని అంతా తన మీదనే వేసుకున్నారా?



**ఈటల ఇరికించేశారా?**

ఇటీవలి విచారణలో ఈటల రాజేందర్ సైతం అంతా ఆ ఇద్దరే చేశారంటూ కేసీఆర్, హరీష్‌లను దాదాపు ఇరికించినట్టే స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆర్థిక శాఖకు సంబంధం లేకుండా కాళేశ్వరం నిర్వహించారన్నారు. ఈటల వాఖ్యల తర్వాత.. లక్ష కోట్ల నిధులను ఆర్థిక శాఖకు సంబంధం లేకుండా ఏ విధంగా సేకరించారో హరీష్‌రావు కమిషన్ ముందు చెప్పారా? అనేది ఆసక్తికరంగా మారింది. అటు, ఇరిగేషన్ శాఖ చెప్పినట్టే కాళేశ్వరంలో విధులు నిర్వహించాం, పనులు చేపట్టాం అంటూ ఇప్పటికే కమిషన్ ముందు అధికారులు సైతం వివరణ ఇచ్చారు.

ప్రజాక్షేత్రం
తెలుగు దినపత్రిక
10.06.2025
మంగళవారం | హైదరాబాద్

# లారీ ఢీకొట్టిన వ్యక్తి మృతి

**వలిగొండ,జూన్ 09(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని ముద్దాపురం గ్రామానికి చెందిన ,సోలిపురం నర్సిరెడ్డి తండ్రి ముత్యం రెడ్డి తన వ్యవసాయ పనులు ముగించుకొని ఇంటికి తిరిగి వస్తున్న క్రమంలో, తొర్రూరు టు వలిగొండ రోడ్డు మీద వెనుక నుంచి వచ్చిన లారీ ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి.క్షతగాత్రుని వెంటనే హైదరాబాదులోని సాయి సంజీవని ఆసుపత్రికి తరలించారు.చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు, మృతిని కుమారుడు సోలిపురం నరేందర్



రెడ్డి ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వలిగొండ ఎస్సై వి యుగేందర్ తెలిపారు.

# ఎల్ఓసి చెక్కు అందజేత

**కుంభం అనిల్ కుమార్ రెడ్డి**

**వలిగొండ,జూన్ 9(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని మొగిలిపాక గ్రామానికి చెందిన ,మరల పవిత్ర గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో ఆసుపత్రి లో ఉండగా ,ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి తన నిధుల నుండి రెండు లక్షల 50వేల రూపాయలు ఓసీ చెక్కును అందజేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు మామిడి సత్తి రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు పబ్బు ఎల్లయ్య, జై సింహారెడ్డి ,నరేందర్ చారి ,అంజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# చిత్తాపురం గ్రామంలో వైభవంగా సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవం

**వలిగొండ,జూన్ 9(ప్రజాక్షేత్రం):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని చిత్తాపురం గ్రామంలోని, శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి 17వ వార్షిక సందర్భంగా, ఆలయములో సోమవారం రోజున స్వామి అమ్మవార్ల కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు, ఈ క్రతువును తిలకించేందుకు గ్రామస్తులు అధిక సంఖ్యలో తల్లి వచ్చారు ,ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ భీమా నాయక్ ఆలయ చైర్మన్ కందటి సోమిరెడ్డి, ధర్మకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# మృతుడి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సాయం చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి

**నారాయణపురం,జూన్ 09(ప్రజాక్షేత్రం):** నారాయణపురం మండలం గుజ్జ గ్రామానికి చెందిన నీకాసైనా కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎర్ర పరమేష్ మరణించిన వార్త తెలుసుకొని...విచారం వ్యక్తం చేస్తూ వారి భౌతికకాయానికి పూలమాల వేసి వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి... అంత్యక్రియలకు 10,000 (పదివేల రూపాయలు) మరియు కుటుంబానికి(ఆడపిల్లలకు) భరోసాగా 1,00000 (లక్ష రూపాయలు) ఆర్థిక సహాయం ప్రకటించి...పిల్లల చదువుకు కూడా సహకరిస్తానని తెలిపారు.



# నూతన మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన లక్ష్మణ్, వాకిటి శ్రీహరి లకు శుభాకాంక్షలు తెలిపిన రహీమ్ షరీఫ్

**నారాయణపురం,జూన్ 09 (ప్రజాక్షేత్రం):** తెలంగాణ రాష్ట్ర మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ నియోజక వర్గం ఎంఎల్ఏ వాకిటి శ్రీహరి,ధర్మపురి నియోజకవర్గం ఎంఎల్ఏ లక్ష్మణ్ కుమార్ లను కాంగ్రెస్ పార్టీ మునుగోడు నియోజకవర్గం మైనారిటీ నాయకులు ఎండీ రహీం షరీఫ్ హైదరాబాద్ లోని మినిస్టర్ క్వాటర్స్ లో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేసి శుభాకాంక్షలు తెలపడం జరిగింది. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక వర్గాలకు చెందిన ఎంఎల్ఏ లను మంత్రి వర్గ విస్తరణలో భాగంగా మంత్రి పదవులు కేటాయించడంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.




# రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు – ఆలూర్ రైతులకు సాంకేతిక అవగాహన

**నిజామాబాద్, జూన్09(ప్రజాక్షేత్రం):** ఆలూర్ మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం విజయవంతంగా నిర్వహించారు. కార్యక్రమంలో సౌందర్య (వ్యవసాయ శాస్త్రవేత్త, ప్రాంతీయ చెరకు మరియు వరి పరిశోధన స్థానం, రుద్రూర్) వెంకట్ రెడ్డి (అసిస్టెంట్ ప్రొఫెసర్, ఫుడ్ సైన్స్ అండ్ టెక్నాలజీ కళాశాల, రుద్రూర్) ముఖ్య అతిథులుగా హాజరై రైతులకు సాంకేతిక అంశాలపై అవగాహన కల్పిస్తూ రైతులకు పలు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువుల వినియోగం, తడిపొడి సాగు విధానం ద్వారా నీటి పొదుపు, అవసరమైనప్పుడు మాత్రమే పురుగుమందుల వినియోగం, పంట వైవిధ్యీకరణతో సుస్థిర ఆదాయం పొందే మార్గాలు, రసీదు సంరక్షణతో నష్టపరిహారం సాధ్యం అయ్యే అంశాలపై వివరించారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా చెట్ల పెంపకం అవసరం పట్ల కూడా అవగాహన కల్పించారు. చెట్లు వాతావరణ మార్పులను నియంత్రించడంలో కీలకంగా ఉంటాయని, వాటి వల్ల జీవవైవిధ్యం, భూగర్భ జలాల నిల్వ మెరుగవుతాయని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రాంబాబు, వ్యవసాయ విస్తరణ అధికారులు రమ్య, వసుధం, వీడిసి చైర్మన్, వెటర్నరీ డాక్టర్ సందీప్ రెడ్డి, ఏఎంసీ డైరెక్టర్ మల్లారెడ్డి, గ్రామ అభ్యుదయ రైతులు విజయ్, శ్రీ



నివాస్ రెడ్డి, ఉదయ్, మల్లయ్య, మనీష్ తదితరులు పాల్గొన్నారు.

# వర్కింగ్ జర్నలిస్టుల చట్టాలను కేంద్రం పునరుద్ధరించాల్సిందే

- 70 ఏళ్ల తర్వాత రద్దు చేయడం దారుణం
- వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ఆధ్వర్యంలో నలబ్యాడ్జీలతో శాంతి యుత నిరసన

**కలెక్టరేట్,జూన్ 9(ప్రజాక్షేత్రం):** దేశవ్యాప్తంగా వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన రెండు చట్టాలను కేంద్రం రద్దు చేయడం తగదని జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు, విశాఖ జిల్లా అధ్యక్షులు. పి నారాయణలు అన్నారు. ఆయా రెండు చట్టాలు రద్దును నిరసిస్తూ సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట వర్కింగ్ జర్నలిస్టులు నల్ల బ్యాడ్జీలతో శాంతియుత నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు, పి..నారాయణలు మాట్లాడుతూ వర్కింగ్ జర్నలిస్టులకు సంబంధించిన చట్టం 1955లో కేంద్రం అమల్లోకి తేవడం జరిగిందన్నారు. అలాగే వేతనాలు చెల్లింపునకు సంబంధించిన చట్టం 1958 నుంచి అమలు చేయడం జరిగిందన్నారు. మరి 70 ఏళ్ల తర్వాత ఈ రెండు చట్టాలు రద్దు చేయడం వల్ల జర్నలిస్టులకు తీవ్రంగా నష్టం వాటిల్లే అవకాశం ఉందన్నారు. కాబట్టి కేంద్రం రద్దు చేసిన ఈ రెండు చట్టాలను జర్నలిస్ట్ ల పరిస్థితులు దృష్టి లో ఉంచుకొని తక్షణమే పునరుద్ధరించాలని వీరు డిమాండ్ చేశారు. ఇప్పటికే వర్కింగ్ జర్నలిస్టుల పరిస్థితి దయనీయంగా మారిందని వీరు అభిప్రాయపడ్డారు. జర్నలిస్టులకు పూర్తిస్థాయిలో సంక్షేమం కొరవడిందని,అలాగే ఉద్యోగ భద్రతతో పాటు వేతనాలు చెల్లింపులు,దాడుల నియంత్రణకు సంబంధించి సరైన చట్టాలు లేవని అందువల్లే మీడియా కమిషన్ ఏర్పాటు ను తాము ఎప్పటినుంచో స్వాగతిస్తున్నామన్నారు. వీటితోపాటు అటాక్స్ కమిటీలు,ఇతర ప్రభుత్వ కమిటీల్లో కూడా జర్నలిస్టుల సంఘాలకు విధిగా ప్రాతినిధ్యం కల్పించాల్సిందేనన్నారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ కార్యదర్శి జి. శ్రీనివాస్ రావు,బ్రాడ్ కాస్ట్ జర్నలిస్టుల జిల్లా అధ్యక్షులు ఇరోతి ఈశ్వర్ రావు కార్యదర్శి కె. మదన్. చిన్న మధ్య తరహా పత్రికల సంఘం అధ్యక్షుడు జగన్మోహన్, జర్నలిస్టు నేతలు వి. శ్రీనివాస్ రావు, కృష్ణ మూర్తి నాయుడు, శ్రీనివాస్ నాయుడు, కామన్న, కేవీ శర్మ, చక్రి,..నాయుడు ,సత్య నారాయణ. నగేష్ బాబు.. శ్రీ లత, మాధవి గౌతమ్,వినయ్, శివ,పాల్గొన్నారు..




# రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతుంది

- సామాన్యులను నట్టేట ముంచుతున్న ప్రభుత్వం
- ఆ రెండు కులాలదే రాష్ట్రంలో ఆధిపత్యం
- ప్రభుత్వ భూములు ప్రైవేట్ వ్యక్తులకు ధారధత్తం
- ప్రజలలో చైతన్యం రావాలి
- ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజా సమస్యలపై పోరాటం
- ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్, రిటైర్డ్ డిజిపి డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు

**విశాఖపట్నం, జూన్ 9(ప్రజాక్షేత్రం ):** ఆంధ్రప్రదేశ్ లో ప్రజా వ్యతిరేక పాలన కొనసాగుతుందని ఆల్ ఇండియా బహుజన్ సమాజ్ పార్టీ జాతీయ కోఆర్డినేటర్, రిటైర్డ్ డిజిపి డా. జుజ్జవరపు పూర్ణచంద్ర రావు ఆరోపించారు. ఆ రెండు కులాల వారిదే ఎప్పుడు రాష్ట్రంలో ఆదిపత్యం సాగుతుందని అన్నారు. సోమవారం ద్వారక నగర్ పౌర గ్రంథాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సాగుతున్న కూటమి పాలనపై మండిపడ్డారు. అమలు కానీ హామీలను ఎన్నికల ముందు ప్రకటించి అధికారంలో వచ్చాక ప్రభుత్వం ఆ హామీలను పక్కన పెట్టిందని దుమ్మెత్తి పోశారు. ఆల్ ఇండియా బహుజన సమాజ పార్టీ ఎప్పుడు ప్రజల పక్షాన పోరాటం చేస్తుందని తెలిపారు. తమ పార్టీ బీసీలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. రాష్ట్రంలోనే కాదు దేశంలో కూడా బీసీలకు సరైన ప్రాధాన్యత లేదని అన్నారు.




# డిప్యూటీ స్పీకర్ కు శుభాకాంక్షలు తెలిపిన నిమ్మల శ్రీనివాస్ యాదవ్

**నర్సింహులపేట, జూన్ 09(ప్రజాక్షేత్రం):** డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రనాయక్ కు డిప్యూటీ స్పీకర్ పదవి సందర్భంగా నర్సింహుల పేట యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నిమ్మల శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీలో సామాజిక న్యాయం పాటిస్తుందని మరోసారి రుజువైందని అన్నారు. సామాజిక న్యాయానికి పెద్ద పీట వేస్తూ చారిత్మాత్మక నిర్ణయం తీసుకున్న ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖార్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఇంచార్జ్



మీనాక్షి నటరాజన్, సీఎం రేవంత్ రెడ్డి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడలకు కృతజ్ఞతలు తెలిపారు.




# జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య అందించండి




- రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డికి జర్నలిస్టుల వినతి పత్రం
- విద్యాశాఖ అధికారికి వినతి పత్రం అందజేసిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) నాయకులు

**రంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 09(ప్రజాక్షేత్రం):** జర్నలిస్టుల పిల్లలకు ప్రైవేటు పాఠశాలల్లో రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని టియుడబ్ల్యూజే (ఐజేయు) రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సలీం, ఉపాధ్యక్షుడు కొనియాల భాస్కర్, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా అధ్యక్షుడు చెక్కల శ్రీశైలం, కార్యదర్శి రాఘవేందర్ యాదవ్ (రఘు) తో పాటు కార్యవర్గ సభ్యులు కోరారు. సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ నారాయణ రెడ్డి కి టీయూడబ్ల్యూజే (ఐజేయు) ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. అదేవిధంగా జిల్లా విద్యాశాఖ అధికారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిస్టుల పిల్లలు కార్పొరేట్ పాఠశాలల్లో విద్యను అభ్యసించేందుకుగాను ఫీజులు రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. గతంలో మాదిరిగా ఉన్న ఫీజులో 50% రాయితీ కల్పించేందుకు ప్రభుత్వం కృషి చేయాలని పేర్కొన్నారు. ఇప్పటికే కొన్ని జిల్లాల్లో విద్యాశాఖ ప్రత్యేక సర్కులర్ ను జారీ చేశారని గుర్తు చేశారు. మరో మూడు రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభమయ్యే అవకాశం ఉంది కాబట్టి సంబంధిత విద్యాశాఖ అధికారులు సకాలంలో స్పందించి రాయితీకి సంబంధించిన సర్కులర్ ను జారీ చేసేందుకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి రంగారెడ్డి జిల్లా బ్యూరో చీఫ్ లు ప్రదీప్,పాండు, కలెక్టరేట్ రిపోర్టర్లు బాలు, భాస్కర్, పాండురంగ రెడ్డి, పాండు యాదవ్, రాజేంద్ర నగర్ నియోజకవర్గ అధ్యక్షులు దామోదర్ రెడ్డి, వర్కల చందు, ప్రేమ్, డి శ్రీనివాస్, రాజ్ కుమార్, శ్రావణ్, మహేందర్, కలెక్టరేట్ రిపోర్టర్లు శ్రీనివాస్, ఇలియాజ్, శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సర్కార్ బడుల్లో విద్యార్థులను చేర్పించడమే లక్ష్యం..!

- ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచుతాం
- బడిబాట కార్యక్రమంపై చిన్నకల్వల గ్రామంలో గ్రామసభ

**సుల్తానాబాద్, జూన్ 09(ప్రజాక్షేత్రం):** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన బడిబాట కార్యక్రమం ద్వారా సర్కారు బడుల్లో విద్యార్థులను చేర్పించడమే లక్ష్యంగా కృషి చేస్తున్నామని చిన్నకల్వల మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు పర్కాల ఎల్లయ్య తెలిపారు. అలాగే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య పెంచే దిశగా విద్యాశాఖ బడిబాట కార్యక్రమంపై నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. సోమవారం బడిబాట కార్యక్రమంపై చిన్నకల్వల గ్రామంలో అధికారుల, గ్రామస్తుల ఆధ్వర్యంలో గ్రామ సభ నిర్వహించారు. సుల్తానాబాద్ మండలంలోని చిన్నకల్వల గ్రామంలో మండల పరిషత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పిల్లలను చేర్పించడానికి సోమవారం ఉపాధ్యాయులు నడుం బిగించారు. ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం యేటా బడిబాట కార్యక్రమాన్ని నిర్వహిస్తోందని అన్నారు. ప్రాథమిక ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులందరూ గ్రామంలో పర్యటిస్తూ నాణ్యమైన విద్య, కల్పిస్తున్న సౌకర్యాలు, ఉచిత ప్రయోజనాల గురించి వివరిస్తూ, తల్లిదండ్రులు పిల్లలను చేర్పించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో అందిస్తున్న మధ్యాహ్న భోజనం,ఉచిత యూనిఫామ్స్, ఉచిత పాఠ్యపుస్తకాలు, నోట్ బుక్స్ తదితర వాటి గురించి తల్లిదండ్రులకు వివరిస్తూ మాట్లాడారు. ప్రైవేట్ పాఠశాలల మోజులో పడి అధిక ఫీజులు చెల్లించి ఆర్థికంగా తల్లిదండ్రులు నష్టపోతున్నారని ఉపాధ్యాయులు వివరించారు. గ్రామ ప్రభుత్వ పాఠశాలలో నిర్వహిస్తున్న ప్రత్యేకతల గురించి తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించి, వారితో మాట్లాడారు.అనంతరం గ్రామంలో ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామస్తులు బడిబాటపై ర్యాలీ నిర్వహించి, ప్రతిజ్ఞ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ ఏరుకొండ రమేష్‌గౌడ్, ఉపాధ్యాయులు ఎం.సాయిలు, కే. పద్మ, జి ప్రసన్న కుమారి, డి.ఎన్ హరిప్రియ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.





WWW.PRAJAKSHETRAM.IN



## అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలి

**పెద్దపల్లి, జూన్ 09(ప్రజాక్షేత్రం):** ప్రజల అర్జీలను త్వరితగతిన పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల అర్జీలను స్వీకరించారు. ప్రజలు తమ సమస్యలు తెలుపుతూ ఇచ్చిన దరఖాస్తులను పరిశీలించి త్వరితగతిన పరిష్కరించాలని అన్నారు. పెద్దపల్లి మండలం భోజం పేట గ్రామానికి చెందిన కే.సాయి కృష్ణ తన తండ్రి కే.రమేష్ 2019 సంవత్సరంలో మరణించాడని తన తండ్రి పేరు మీద ఉన్న రెండు ఎకరాల భూమి ఏళ్లు తనకు బదలాయించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా తహసిల్దార్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. సుల్తానాబాద్ మండలం రేగడి మద్దిగుంట గ్రామానికి చెందిన టి.ఎం.మల్లయ్య కుమారులు స్వామి, మల్లేష్ గ్రామంలో తమ ఇంటికి వెళ్లే దారిని కబ్జా చేస్తే తమను బెదిరింపులకు గురి చేస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకో తహసిల్దార్ కు రాస్తూ వెంటనే విచారించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ప్రజావాణిలో జిల్లా అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## జూన్ 30 వరకు రేషన్ గడువు పొడిగింపు

**పెద్దపల్లి అదనపు కలెక్టర్ డి.వేణు**



**పెద్దపల్లి, జూన్ 09(ప్రజాక్షేత్రం):** రేషన్ కార్డుదారులు తమ రేషన్ తీసుకునేందుకు గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని అదనపు కలెక్టర్ డి.వేణు సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర పౌరసరఫరాల శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు పెద్దపల్లి జిల్లా రేషన్ కార్డు లబ్ధిదారులకు ప్రజా పంపిణీ బియ్యం జూన్ మాసంలో మూడు నెలలు ఒకేసారి పంపిణీ చేస్తున్నందున గడువు జూన్ 30 వరకు పొడిగించడం జరిగిందని లబ్ధిదారులు ఎవరు ఆందోళన చెందకుండా ఇట్టే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

## సుల్తానాబాద్ కెజీబీవీలో వంటకాల శిక్షణా శిబిరం

**సుల్తానాబాద్,జూన్ 09(ప్రజాక్షేత్రం):** సుల్తానాబాద్ మండలంలోని సుల్తాన్ పూర్ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో వంటకాల శిక్షణ శిబిరాన్ని జిసిడిఓ కవిత ప్రారంభించారు. వంటకాలను మరింత రుచికరంగా మరియు పరిశుభ్రంగా తయారు చేయడం కోసం ప్రత్యేక శిక్షణా శిబిరం ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, పిల్లలకు మంచి ఆరోగ్యాన్ని అందించాలంటే శుభ్రతతో పాటు పోషకాహారానికి కూడా ప్రాముఖ్యత నివ్వాలని ఆదేశించారు. ఈ శిక్షణలో కొత్త మెనూ వివరంగా తెలియజేయబడిందని తెలిపారు. తగిన పరిమాణాలు, తయారీ పద్ధతులు ప్రాక్టికల్‌గా చూపించబడిన, ఈ శిబిరంలో వంటకాలు స్వయంగా వండడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా గుడ్డు బజ్జి వడ, బొండా, పకోడీ వంటి స్నాక్స్,అలాగే కందగడ్డ, చామగడ్డ కూరలు,గుడ్డు టమాటా వంటి కొత్త రుచులను కనువిందు చేశారు. ఈ శిక్షణా శిబిరం ద్వారా వంటకాలలో కొత్త ఉత్సాహం నెలకొందని సూచించారు. విద్యార్థులకు ఆరోగ్యకరమైన మరియు రుచికరమైన భోజనాన్ని అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కోఆర్డినేటర్ మంజుల, కేజీబీవీ స్పెషల్ ఆఫీసర్ స్వప్న, డిఆర్ పి స్రవంతి, శ్రీజ తదితరులు పాల్గొన్నారు.





## ఎంపిడిఓ ఆఫీస్ తాళం వేసిన ఓనర్ భాగ్యమ్మ

**అమరచింత జూన్, 09(ప్రజాక్షేత్రం):**

వనపర్తి జిల్లా అమర్ చింత మండలం కొత్త మండలం ప్రారంభమైనప్పటి నుండి అద్దె భవనంలో ఎంపిడిఓ కార్యాలయం కొనసాగిస్తున్నారు. గత కొన్ని రోజులుగా యజమానికి అద్దె చెల్లించకపోవడంతో ఎంపిడిఓ కార్యాలయం కి తాళం వేసిన యజమాని గతంలో కూడా మూడు నాలుగు సార్లు తాళం వేసిన అధికారులు ఇస్తామని మూడు లక్షల చెక్కు ఇచ్చిన అమౌంటు రాలేదు ఇంకా ఆరు నెలల అద్దె బకాయి చెల్లించలేదని యజమాని భాగ్యమ్మ తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి అద్దె బకాయి చెల్లించాలని ఇంటి యజమాని కోరుతున్నారు.





# ప్రారంభానికి ముస్తాబైన ఎలిగేడు పోలీస్ స్టేషన్..!

- సంవత్సరాలుగా ఎదురు చూస్తున్న ఎలిగేడు పోలీస్ స్టేషన్ రెడీ
- ప్రజల అవసరాల నిమిత్తం పోలీస్ స్టేషన్
- హామీ ఇచ్చిన ప్రకారం ఎలిగేడు పోలీస్ స్టేషన్ ను ఏర్పాటు చేశాం
- పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు

**సుల్తానాబాద్/ఎలిగేడు, జూన్ 09(ప్రజాక్షేత్రం):** గత కొన్ని సంవత్సరాల నుండి ఎదురుచూస్తున్న పెద్దపల్లి సబ్ డివిజన్ పరిధిలోని ఎలిగేడు పోలీస్ స్టేషన్ ప్రారంభానికి ముస్తాబైంది. ఇచ్చిన హామీ ప్రకారం ఎలిగేడు మండల పోలీస్ స్టేషన్ ను ఈ నెల 13న ప్రారంభం సందర్భంగా స్థానిక ఏసీపీ సీఐలు, పోలీస్ సిబ్బందితో కలిసి సోమవారం పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు ఎలిగేడు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ,ఎలిగేడు మండలం ఏర్పడి 22 సంవత్సరాలు గడుస్తున్న స్థానిక ప్రజల అవసరాలకు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వాటిని దృష్టిలో పెట్టుకొని ఈనెల 13న జిల్లా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జిల్లా కలెక్టర్ యంత్రాంగంతో పోలీస్ స్టేషన్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. వీటితోపాటు పెద్దపల్లి రూరల్ పోలీస్ స్టేషన్, ట్రాఫిక్, మహిళ పోలీస్ స్టేషన్లను సైతం ప్రారంభిస్తున్నట్లు పేర్కొన్నారు. ఎలిగేడు మండల ప్రజలు వివిధ సమస్యల నిమిత్తం జూలపల్లి పోలీస్ స్టేషన్ కు తరలి వెళ్లే వారని, ఈనెల 13 తో వారి సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. గతంలో ఎలిగేడు మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్ మంజూరు కోసం ప్రతిపక్షంలో తాను మండల కేంద్రంలోని అంబేద్కర్ కూడలి వద్ద దీక్షకు కూర్చోవడం జరిగిందని గుర్తు చేశారు. ఆనాడు ఎన్నికల సమయంలో తాను శాసనసభ్యులుగా ఎన్నికైన తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎలిగేడు పోలీస్ స్టేషన్ మంజూరు చేస్తామని హామీ ఇచ్చినట్లుగా ఇప్పుడు పోలీస్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో పోలీస్ శాఖ అధికారులు మరియు ఎలిగేడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు మాజీ సర్పంచ్ లు,ఎంపీటీసీ లు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## టియుసిఐ జిల్లా మహాసభల గోడ పత్రిక విడుదల

**టియుసిఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్**

**ఆత్మకూరు మండలం జూన్ 09(ప్రజాక్షేత్రం):** టియుసిఐ వనపర్తి జిల్లా మహాసభల గోడ పత్రికలను విడుదల చేస్తూ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టియుసిఐ జిల్లా కార్యదర్శి ప్రసాద్ ఆత్మకూరు మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మహమ్మద్ నాయకులు మైను బాలకృష్ణన్న సతీష్ సరిత తదితర కార్మికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసాద్ మాట్లాడుతూ జూన్ 11న అమరచింత పట్టణంలో జరుగు ప్రథమ మహాసభలను జయప్రదం చేయగలరని కోరారు. సుమారు 15 రంగాలలో కార్మికుల్ని కూడగట్టి కార్మిక సమస్యల కోసం నిరంతరం కృషి చేస్తూ కార్మిక వర్గానికి హక్కుల కోసం రాజీలేని పోరాటాలు చేస్తున్న సంఘం కార్మిక సంఘం టియుసిఐ మున్సిపల్ వర్కర్లు మార్కెట్ హమాలీలు మధ్యాహ్న భోజన వర్కర్లు భవన నిర్మాణ కార్మికులు గ్రామపంచాయతీ వర్కర్ కార్మికులు షాపు వర్కర్లు వెల్డర్ వర్కర్లు వ్యవసాయ కూలీలు పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. అమరచింతలో జూన్ 11న అమరచింత బస్టాండ్ నుండి ఉదయం 11 గంటలకు ర్యాలీ ప్రారంభమై బహిరంగ సభ ఉంటుంది ఈ మహాసభలకు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునివ్వడం జరిగింది.

## అభివృద్ధి నిరంతర ప్రక్రియ

- 5 కోట్ల 81 లక్షలతో పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**రాజేంద్రనగర్, జూన్ 09(ప్రజాక్షేత్రం):** అభివృద్ధి అనేది నిరంతర ప్రక్రియ అని ఎమ్మెల్యే ప్రకాష్‌గౌడ్ అన్నారు. సోమవారం నాడు బండ్లగూడ జాగీర్ మున్సిపాల్ కార్పొరేషన్లో అప్పా వద్ద, ఆరోవ వార్డు సన్ సిటీ, బాలాజీ పాపాలల్ వార్డ్ లోని తిరుమల హిల్స్, శ్రీనివాస నగర్, ఇంద్రారెడ్డి కాలనీలో, విగ్నేశ్వరా కాలనీ,కె కె నగర్ ఫేస్2, వెంకటేశ్వర కాలనీ, శివా సాయి నగర్, విష్ణుప్రియ కాలనీ లలో రూ. 5 కోట్ల 81 లక్షలతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్డు వెడల్పు పనులకు ఎమ్మెల్యే శకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ..... బండ్లగూడ మున్సిపాల్ కార్పొరేషన్ లో పరిధిలో అన్ని రంగాల్లో అభివృద్ధి పరచాలన్నదే తన సంకల్పమని ఎమ్మెల్యే అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నట్లు గుర్తుచేశారు. ఇది వరకు కాలనీలలో సీసీ రోడ్డు, డ్రైనేజీలు ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాలనీల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులు వేగంగా సాగుతున్నాయన్నారు. వచ్చే నాలుగేళ్లలో మున్సిపాలిటీ రూపురేఖలు మారుస్తామన్నారు. ఈకార్యక్రమంలో బీజేఎంసీ కమీషనర్ శరత్ చంద్ర, మాజీ మేయర్, మాజీ డిప్యూటీ మేయర్, మాజీ కార్పొరేటర్లు, వివిధ పార్టీల నాయకులు, మునిసిపల్ అధికారులు మరియు స్థానికులు పాల్గొన్నారు.



## ఆధ్యాత్మిక చింతనతో అలవర్చుకోవాలి

**ఎమ్మెల్యే టి ప్రకాష్ గౌడ్**

**రాజేంద్రనగర్, జూన్ 09(ప్రజాక్షేత్రం):** ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన అలవర్చుకోవాలని రాజేంద్రనగర్ నియోజకవర్గం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ ్అన్నారు. సోమవారం బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డు లోని ఇందిరమ్మ కాలనీలో స్థానిక మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ దేవాలయాన్ని సందర్శించి ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు పాల్గొని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ....గ్రామ దేవతల అనుగ్రహం ఆశీస్సులు ప్రతి ఒక్కరికి పై ఉండాలని అయన ఆకాంక్షించారు. మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఎమ్మెల్యేను శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమంలోగుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్, మాజీ కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్, నాయకులు సంగా రెడ్డి, హరీష్ గౌడ్, చంద్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి చొరవతో రోడ్డు ప్రారంభం

**కుత్బుల్లాపూర్ జూన్ 09(ప్రజాక్షేత్రం):**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం గాజులరామారం 125 డివిజన్ శ్రీరామ్ నగర్ పరిధిలోని బేకరీ గడ్డ లో సీసీ రోడ్ పూర్తిగా పాడువటంతో బస్తి వాసులు తీవ్ర ఇబ్బంది. అవుతుండడంతో బస్తి వాసులు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి ని గత నెల సంప్రదించగా వారి సమ్యసపై స్పందించి జిహెచ్ఎంసి ఫండ్స్ ద్వారా సిసి రోడ్ నిర్మాణానికి 29,00,000 రూ మంజూరు చేయించి సోమవారం రోడ్డు ప్రారంభించిన నియోజకవర్గ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి అనంతరం బస్తి వాసులు శాలువాతో సత్కరించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రషీద్, డివిజన్ అధ్యక్షులు ఎండి లాయక్, 126 అధ్యక్షులు గణేష్, గఫ్ఫార్, యూసీఫ్, రహీమ్, ఖలీమ్, చాంద్ భాయ్, కాజా, మహేష్, ఖదీర్, జలీల్ ఖాన్, ఫయాజ్, యాదుల్, ఇస్మాయిల్, గుప్తా, మెహబూబ్, గౌస్ ఉద్దీన్, విజేందర్, సౌరవ్ మరియు కాలనీ సభ్యులు పాల్గొన్నారు.




## చిన్న మంగళారం ఇందిరమ్మ ఇండ్ల పంపిణీ

- ఘనంగా స్వాగతం పలికిన గ్రామ ప్రజలు
- భీమ్ భరత్ చేవెళ్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి

**మొయినాబాద్ జూన్ 09(ప్రజాక్షేత్రం):** మండలంలోని చిన్న మంగళవారం గ్రామంలో ఇందిరమ్మ ఇండ్లకు చేవెళ్ళ నియోజక వర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి భీమ్ భరత్ ముగ్గు పోసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మానయ్య, జిల్లా ఉపాధ్యక్షులు కొత్త జైపాల్ రెడ్డి, సర్దార్ నగర్ మర్కెట్ కమిటీ డైరెక్టర్ బాలకృష్ణారెడ్డి, కేబుల్ రాజు, మండల సీనియర్ నాయకులు గన్నేపాగ నర్సింగ్ రావు, అల్లం శ్రీనివాస్ రెడ్డి,జయరాం రెడ్డి, మండల ఫిషర్మెన్ కమిటీ అధ్యక్షులు టి.బిక్షపతి, చిన్నమంగళారం గ్రామ మాజీ సర్పంచ్ అద్దెట్ల వాసు దేవులు, మాజీ డైరక్టర్ గుబ్బ వెంకటేశం, సీనియర్ నాయకులు నియజుద్దీన్, నజీర్, మొండి ఆనందం, గన్నెపాగ ప్రవీణ్, నడిమింటి రత్నం, డైరక్టర్ నడిమింటి గంగమ్మ ఇందిరమ్మ కమిటీ మెంబెర్ గన్నెపాగ అనుసుజా, నస్రీన్ బేగం, ఆంజద్, ఫయస్, షఫీ,అజీమ్, మహ్మద్, ఉమ్మార్, సురేష్ అందాపూర్, అజీజ్ నగర్,మాణిక్య రెడ్డి, జైపాల్ రెడ్డి, నరేందర్ గౌడ్, శ్రీపాల్ రెడ్డి, చిలుకూరు వీరభద్రస్వామి కనగల రాజు, ప్రభాకర్ రెడ్డి, వీరన్నపేట్ విట్టల్ ,ఎలుక గూడా మీనాజ్ ,బాకారం చంద్రశేఖర్, అజిత్ నగర్ అశోక్, తదిరర నాయకులు గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొని విజయవంతం చేశారు.



## క్రమశిక్షణ కమిటీ అధ్యక్షులు గా పాటుకూరి నరేష్

- ఎన్నుకున్న ప్రజా సంకల్ప వేదిక కేంద్ర కమిటీ సభ్యులు
- ఆమోదించిన వ్యవస్థాపక అధ్యక్షులు మదిరె రంగసాయిరెడ్డి



**విజయవాడ జూన్ 09(ప్రజాక్షేత్రం):** ప్రజా సంకల్ప వేదిక స్వచ్ఛంద సంస్థ క్రమశిక్షణ సంఘం అధ్యక్షులు గా చిత్తూరు జిల్లాకు చెందిన పాటుకూరి నరేష్‌ను ఎన్నుకున్నారు. ఆదివారం విజయవాడ కేంద్రంలో జరిగిన కేంద్ర కమిటీ అత్యున్నత స్థాయి సమావేశంలో ఓటింగ్ పద్ధతి ద్వారా క్రమశిక్షణ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రస్తుత మీడియా మరియు జర్నలిజం విభాగం రాష్ట్ర అధ్యక్షులు, సమాచార హక్కు చట్టం చిత్తూరు జిల్లా అధ్యక్షులు అయిన పాటుకూరి నరేష్‌ను అత్యధిక సభ్యులు ఓటింగ్ ద్వారా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా ప్రజా సంకల్ప స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు మదిరే రంగ సాయి రెడ్డి, కమిటీ సభ్యులు తీర్మానాన్ని ఆమోదించారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రజా సంకల్ప వేదికలోని తొమ్మిది విభాగాలు, అలాగే సభ్యులు సైతం ప్రజా సంకల్ప వేదికను నిస్వార్థం గా ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు, రాష్ట్ర స్థాయి లో అవినీతి రహితం గా సేవ చేయడమే లక్ష్యంగా క్రమశిక్షణ కమిటీ పనిచేస్తుందని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అన్నీ విభాగాలు భాద్యతాయుతం గా పని చేయడ మే లక్ష్యం గా ఈ కమిటీ భాద్యతగా మె సులుతుం దన్నారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా జిల్లాలకు నూతన అధ్యక్షులను నియమించారు. పలు అంశాలపై తీర్మానాలు చేశారు. అనంతరం పాటుకూరి నరేష్ మాట్లాడుతూ తనపై ఉంచిన బాధ్యతను శక్తి వంచన లేకుండా సంస్థ అభివృద్ధికి పాటుపడతానని తెలిపారు. ఈ కార్యక్రమం లో కేంద్ర కమిటీ కీలక సభ్యులు పాల్గొన్నారు.

## యోగాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్న తగ్గువారిపల్లి ఉప సర్పంచ్ లోకనాథ నాయుడు, సెక్రటరీ భాస్కర్

**బంగారుపాళ్యం జూన్ 09(ప్రజాక్షేత్రం):**

చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలోని తగువారిపల్లి సచివాలయ పరిధిలో అంతర్జాతీయ యోగా దినోత్సవం ను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యోగాంధ్ర (మే 21 నుండి జూన్ 21 వరకు) కార్యక్రమంలో యోగా కార్యక్రమం అవగాహన నిమిత్తం చేపట్టిన కార్యక్రమాల్లో సోమవారం బంగారు పాలెం మండలం తగ్గువారిపల్లి పంచాయతీ ఆఫీసు నుండి ఎంపీడీవో ఆఫీస్ వరకు ర్యాలీగా వెళ్లి యోగా డే అవగాహన కార్యక్రమం స్లోగన్స్ ఇస్తూ నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తగ్గువారి పల్లి తెలుగుదేశం పార్టీ వైస్ సర్పంచ్ లోకనాథ నాయుడు తగ్గువారిపల్లి సెక్రెటరీ భాస్కర్ యోగ గురువు ప్రతాప్ చంద్ర నాయుడు యోగ విశిష్టతను వివరిస్తూ వివిధ ఆసనాలను వేసే పద్ధతిని నేర్పుతూ ఈ ఆసనాలు వేయడం వల్ల మనసుకు ప్రశాంతత బీపీ, షుగర్ వంటి వ్యాధులు కూడా అదుపులో ఉంటుందని వ్యాయామలు చేయడం వలన ఆరోగ్యకరమైన జీవితం జీవించవచ్చని తెలియజేశారు ఆ ఆసనాల ప్రాముఖ్యతను సవివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అర్షియ, వెంకటేష్, ఉష, రోజా రమణి, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది ఎమ్మెల్ హెచ్ పి దిలీప్, ఆశా కార్యకర్తలు, పంచాయతీ సిబ్బంది, అంగన్వాడీ కార్యకర్తలు, ఆయాలు, నాయకులు షబ్బీర్, సోము, ఉమాపతి, విజయ్ తదితరులు పాల్గొన్నారు.




## హైదరాబాద్-సికింద్రాబాద్ బోనాల పండుగ.. 26 నుంచి బోనాలు

- గోల్కొండ మహంకాళి ఆలయం నుంచి స్టార్ట్
- రూ.20 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
- బోనాల పండుగకు సిద్ధమవుతున్న హైదరాబాద్-సికింద్రాబాద్ జంట నగరాలు

**హైదరాబాద్, జూన్ 09(ప్రజాక్షేత్రం):** ఈ నెల 26 నుంచి ఆషాఢ బోనాల వేడుకలు ప్రారంభమై నెలరోజుల పాటు జరగనున్నాయి. తొలుత గోల్కొండ జగదాంబ మహంకాళి ఆలయంలో బోనం సమర్పిస్తారు. హైదరాబాద్లో 28 ప్రముఖ ఆలయాలు ఉండగా.. వీటి పరిధిలో బోనాలు నిర్వహించనున్నారు. ఆయా ఆలయాల్లో పూజా కార్యక్రమాలకు హాజరయ్యే అతిథుల వివరాలను ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్లు లిస్ట్ అవుట్ చేశారు. అంతేకాకుండా, గతంలో జరిగిన పొరపాట్లకు ఆస్కారం లేకుండా ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటున్నది. ఆలయాలకు వచ్చే భక్తులకు తాగునీటి సౌకర్యం కల్పిస్తున్నారు. చలువ పందిళ్లు వేస్తున్నారు. ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నారు. బోనం సమర్పణలో ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు చేపడుతున్నారు. పోలీసు బందోబస్తు, ట్రాఫిక్ ఇబ్బందులపై రివ్యూలు నిర్వహిస్తున్నారు. ఏర్పాట్లపై అధికారులకు ఇప్పటికే మంత్రి కొండా సురేఖ, కమిషనర్ ఆదేశాలు ఇచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ ద్వారా దిశానిర్దేశం చేశారు. ఒకటిరెండ్రోజుల్లో ఆలయ అధికారులతో సమీక్ష నిర్వహించనున్నట్టు తెలిసింది.

**బల్కంపేట ఎలమ్మ ఆలయంలో జులై 1న**

బల్కంపేట ఎల్లమ్మ ఆలయంలో జులై 1వ తేదీన బోనాల కార్యక్రమం నిర్వహిస్తున్నట్టు అధికారులు తెలిపారు. అలాగే, 13, 14 తేదీల్లో సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి ఆలయంలో, 20, 21 తేదీల్లో లాల్ దర్వాజా సింహవాహినీ మహంకాళి ఆలయంలో, నాచారంలోని మహంకాళి సమేత మహంకాళేశ్వర ఆలయంలో బోనాలు ఉంటాయని అధికారులు వెల్లడించారు.

**ఏర్పాట్లకు 20 కోట్లు మంజూరు..**

ఆషాఢ బోనాల ఏర్పాట్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ.20 కోట్లు మంజూరు చేసింది. ఈ నిధులతో ఆలయాలకు వచ్చే భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించనున్నారు. గ్రేడ్లను బట్టి ఆలయాలకు దేవాదాయశాఖ ఫండ్స్ రిలీజ్ చేసింది. బోనాల వేడుకల్లో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు పకడ్బందీ ప్రణాళికలు రూపొందిస్తున్నారు.



# పేద ప్రజల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం





- పేదలందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్లు..
- పేదవాడి సొంతింటి కలను నిజం చేస్తాం..
- కొత్తపేటలో రూ.15, లక్షలతో ఆర్ అండ్ బి రోడ్డు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

**భూపాలపల్లి జూన్ 09(ప్రజాక్షేత్రం):** పేద ప్రజల అభివృద్ధి, సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మెల్యే పర్యటించారు. చిట్యాల మండల కేంద్రంతో పాటు కొత్తపేట, ఒడితల, పాశిగడ్డతండా, గోపాలపురం, బావుసింగ్ పల్లి, జడలపేట, వరికోల్ పల్లి, నైన్ పాక, అందుకుతండా, గిద్దెముత్తారం, కాల్వపల్లి, నవాబుపేట, తిరుమలాపూర్, జూకల్, చల్లగరిగ గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే టెంకాయ కొట్టి శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయా గ్రామాలల్లో ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారులకు మంజూరీ పత్రాలను జిల్లా హౌసింగ్ పీడీ, ఎంపీడీఓ, ఎమ్మార్వోలతో కలిసి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు ముఖ్య అతిథిగా హాజరై మంజూరీ పత్రాలను అందజేశారు. కొత్తపేట గ్రామంలో నరేగా నిధులు రూ.15 లక్షలతో ఆర్ అండ్ బీ రోడ్డు నుండి స్మశాన వాటిక వరకు కొత్తగా వేసిన సీసీ రోడ్డును ప్రారంభించారు. అనంతరం బావుసింగ్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ జెండాను ఎమ్మెల్యే ఆవిష్కరించారు. గిద్దెముత్తారం గ్రామంలో రూ.15 లక్షలతో సైడ్ డ్రైనేజీ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. నవాబుపేట గ్రామంలో రూ.10 లక్షలతో కొత్తగా నిర్మించిన ఐకేపీ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలల్లో ఎమ్మెల్యే మాట్లాడుతూ... పేదవాడి సొంతింటి కలను నిజం చేయడమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ లక్ష్యమని, ప్రజలకు ఉపయోగపడే పని చేస్తే వారి నుంచి వచ్చే స్పందన బాగుంటుందన్నారు. గుడిసెలో ఉంటున్న నిరుపేదలకు మొదటి విడతలో ప్రభుత్వం ఇండ్లు మంజూరు చేస్తుందని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం పారదర్శకంగా అమలు చేయాలని, ఎక్కడ లంచాలకు ఆస్కారం లేకుండా ఇండ్లు మంజూరు చేసినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రాజకీయపార్టీలకు అతీతంగా పేద, నిరుపేదలకు మొదటి విడతలో నియోజకవర్గంలోని అన్ని గ్రామాలలో ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. ప్రభుత్వం పెట్టే ప్రతీ రూపాయి కూడా పేదలకు ఉపయోగపడాలని తాము ప్రయత్నిస్తున్నామని ఎమ్మెల్యే అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఒక్క డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను కూడా ఇవ్వని ప్రతిపక్ష నాయకులు ఈరోజు ప్రతీ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన చేస్తుంటే చూసి ఓర్వలేక శిలాఫలకాల ధ్వంసానికి పాల్పడుతున్నారని ఎమ్మెల్యే అన్నారు. ప్రజా ప్రభుత్వం భూపాలపల్లి నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను చూసి ఓర్వలేకనే ఇటువంటి పనులకు పాల్పడుతున్నారని ఎమ్మెల్యే ఎద్దేవా చేశారు. మేము చేస్తున్న అభివృద్ధి పనులకు అడ్డుతగిలితే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. పేదలకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసిన శిలాఫలకాలను ధ్వంసం చేయడం పిరికిపంద చర్య అని అన్నారు. కొత్తపేట, నైన్ పాక గ్రామాలల్లో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల అధ్యక్షులు తిరుపతి, కొత్తపేట మాజీ సర్పంచ్ గజ్జి రవి, కొత్తపేట పంచాయతీ కార్యదర్శి శ్రావణి, సీనియర్ నాయకులు పులి తిరుపతి రెడ్డి, ప్రజా ప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, గ్రామస్తులు ఉన్నారు.

## జగ్గన్నది గొప్ప మనస్సు.. క్యాన్సర్ బాధితురాలికి ఆర్థిక సాయం

**సంగారెడ్డి జూన్ 09(ప్రజాక్షేత్రం):** సంగారెడ్డి నియోజకవర్గంలో క్యాన్సర్ తో బాధపడే నిరుపేదలకు ట్రీట్ మెంట్ కోసం సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆర్థిక సహకారం అందించారు. ఈ సందర్భంగా జగ్గారెడ్డి మాట్లాడుతూ... క్యాన్సర్ ట్రీట్ మెంట్ రూ.లక్షలతో కూడుకున్న వ్యవహారం కావడంతో పేదలు ఆర్థికంగా చితికిపోతున్నారని పేర్కొన్నారు. సంగారెడ్డి పట్టణంలోని సోమేశ్వర వాడకు చెందిన రాణికి బ్రెస్ట్ క్యాన్సర్ వచ్చింది. ట్రీట్ మెంట్ చేయించుకునేందుకు డబ్బులు లేక ఇబ్బందని తెలుసుకున్న జగ్గారెడ్డి మానవత్వంతో రాణిని పరామర్శించిన రూ.4 లక్షలు ఆర్థిక సహాయం చేశారు. క్యాన్సర్ అనేది ఎవ్వరికీ రావొద్దని, క్యాన్సర్ బాధితులది టెన్షన్ లతో కూడిన జీవితమన్నారు. క్యాన్సర్ ట్రీట్ మెంట్ రూ.లక్షలతో కూడుకున్న వ్యవహారం కావడంతో నిరుపేదలు ఆర్థికంగా చితికిపోతున్నారని వాపోయ్యారు. లక్షలు రూపాయాలు ఖర్చు చేసినా కొన్ని సందర్భాల్లో బతకడం కష్టమని, ఆ పేషంట్ ట్రీట్ మెంట్ కోసం అప్పులు చేసిన ఆ కుటుంబాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నాయని తెలిపారు. తన నియోజకవర్గానికి చెందిన ఆర్థిక స్థోమత లేని పేద క్యాన్సర్ పేషెంట్లకు ఆర్థిక సహకారం అందించాలని నిర్ణయించుకున్నట్లు వెల్లడించారు. మొన్న సదాశివపేటలో క్యాన్సర్ పేషంట్ కు రూ.10 లక్షలు, ఇవాళ సంగారెడ్డి పట్టణానికి చెందిన క్యాన్సర్ పేషంట్ కు రూ.4 లక్షలు ఆర్థిక సహకారం చేసినందుకు ఆనందంగా ఉందన్నారు. ఆయన వద్దకు ఆరోగ్య సమస్యల ట్రీట్ మెంట్ కోసం సహాయం కావాలని ఎంతోమంది వస్తారని, వారికి తన వంతుగా సహాయం చేస్తునందుకు సంతోషంగా ఉందన్నారు. కానీ ఎన్నడూ మీడియాలో రాదు.. అది నాకిష్టం ఉండదని జగ్గారెడ్డి చెప్పారు. స్పెసిఫిక్ గా ఇవాళ మీడియా ముందుకు రావడానికి ప్రధాన కారణం రాష్ట్రంలో ఎంతో మంది దాతలు ఉన్నారు. క్యాన్సర్ పేషంట్లకు వారి ద్వారా సహాయం దొరుకుతుందనే ఉద్దేశ్యంతో మీడియా ముఖంగా అందించడం జరిగిందని స్పష్టం చేశారు.



## రాష్ట్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది.




**హైదరాబాద్ జూన్ 09(ప్రజాక్షేత్రం):** రేషన్ కార్డుదారులకు రాష్ట్ర ప్రభుత్వం మరో గుడ్ న్యూస్ తెలిపింది. కేంద్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు తెలంగాణలో జూన్ 2 నుంచి జూన్, జులై, ఆగస్టు నెలలకు సంబంధించి మూడు నెలల ఉచిత రేషన్ బియ్యం ఒకేసారి పంపిణీ చేస్తున్న సంగతి తెలిసిందే. అయితే సాంకేతిక సమస్యలు, లాజిస్టిక్ ఇబ్బందుల కారణంగా కొన్ని ప్రాంతాల్లో రేషన్ పంపిణీలో తీవ్ర ఇబ్బందులు ఎదురువతున్న విషయం ప్రభుత్వం దృష్టికి వచ్చింది. దీనిపై ప్రభుత్వం కీలక ప్రకటన జారీ చేసింది. 3 నెలల రేషన్ పంపిణీ గడువు ఈనెల 30 వరకు పొడగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. తొలుత ఈ పంపిణీ జూన్ 10లోపు పూర్తి చేయాలని అనుకున్నప్పటికీ.. ఈపాస్ యంత్రాల ద్వారా బయోమెట్రిక్ విధానంలో ఒక్కో వ్యక్తికి మూడు నెలల రేషన్ కోసం ఆరుసార్లు వేలిముద్రలు తీసుకోవడం, సాంకేతిక సమస్యలు, నెట్‌వర్క్ అంతరాయం వల్ల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతోంది. కాగా లబ్దిదారులు ఎవరూ ఆందోళన చెందాల్సిన పని లేదని, వారికి పంపిణీ చేసే 3 నెలల స్టాక్ రెడీగా ఉందని సర్కార్ పేర్కొంది. ఈ నెల 30 వరకు అన్ని రేషన్ షాపులు పని చేస్తాయని, ఈలోపు ఎప్పుడైనా తీసుకోవచ్చని పౌరసరఫరాల శాఖ స్పష్టం చేసింది.

## ప్రైవేటు కార్పొరేట్ పాఠశాలల అధిక ఫీజులు అక్రమాలను అరికట్టాలి

- బంగారుపాలెం మండలంలో కార్పొరేట్ స్కూళ్లు అధిక ఫీజులు వసూళ్లు
- ఎల్కేజీ పిల్లలకు 12 వేలు నుంచి 15 వేల రూపాయలు వసూళ్లు
- ఒకటి రెండు మూడు క్లాసులకు పిల్లలకు 15000 రూపాయల వరకు వసూళ్లు
- నోటు పుస్తకాలు, టెక్స్ట్ బుక్స్, అని 8000 రూపాయల వసూళ్లు
- పాఠశాల పేరుతో ఉన్న నోట్ పుస్తకాలు అమ్మకూడదని నిబంధన ఉన్న నోటు పుస్తకాలపై టెక్స్ట్ బుక్ లపై తమ కార్పొరేట్ స్కూళ్ల పేర్లతో ముద్రించి ఉన్న పుస్తకాలను పంపిణీ చేస్తున్న కార్పొరేట్ స్కూళ్లు
- పెట్రేగిపోతున్న కార్పొరేట్ స్కూల్ దందాలు పట్టించుకోని అధికారులు
- గాలికి వదిలేసిన ప్రభుత్వాలు నిర్ణయించిన ఫీజు ధరల పట్టిక బోర్డులు
- యూనిఫామ్, షూస్, టీ షర్ట్, సాక్స్, బెల్ట్, నాలుగు వేల నుంచి 5000 రూపాయలు వసూలు చేస్తున్న ప్రైవేట్ స్కూల్ యాజమాన్యం
- కాలం చెల్లిన వాహనాలతో హెవీ లైసెన్స్ లేని అనుభవం లేని డ్రైవర్లతో విద్యార్థుల జీవితాలతో చెలగాటం

**బంగారుపాళ్యం జూన్ 09(ప్రజాక్షేత్రం):** చిత్తూరు జిల్లా పూతలపట్టు నియోజకవర్గం బంగారుపాలెం మండలంలో కార్పొరేట్ ప్రైవేట్ స్కూల్ అధిక ఫీజుల మాఫియా అరికట్టడంలో అధికారులు విఫలం విద్యా చట్టాన్ని సమగ్రంగా అమలుచేయాలనీ ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల అక్రమ అడ్మిషన్లు నిర్మూలించాలని ఫీజుల దోపిడీని అరికట్టాలని అనుమతులు లేకుండా నడుపుతున్న కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలను సీజ్ చేయాలని విద్యార్థుల తల్లిదండ్రులు తెలియజేశారు పాఠశాల పేరుతో నోటుపుస్తకాలు ముద్రించి, ఒక తరగతికి 12నుంచి 15వేల రూపాయల వసూలుచేస్తున్న కార్పొరేట్ విద్యాసంస్థలు మీద చర్యలు తీసుకోవాలి. విద్యాసంవత్సరం ప్రారంభం కాకమునుపే ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థల యాజమాన్యాలు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా అడ్మిషన్లు చేస్తున్నాయని విద్యాహక్కు చట్టాన్ని ఎవరైనా అతిక్రమిస్తే వారిపై కచ్చితంగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఎలా పడితే అలా అక్రమ వసూళ్లకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలని మండలంలోని తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా బంగారుపాలెం మండలంలోని విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా కార్పొరేట్, ప్రైవేట్ విద్యాసంస్థలు ముందస్తు అడ్మిషన్లు చేస్తున్నప్పటికి వాటిపైన విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని వారు తెలియజేశారు. బంగారుపాళ్యం మండలంలోని తొమ్మిది ప్రైవేట్, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యాసంవత్సరం ప్రారంభం కాకముందే విద్యార్థుల తల్లిదండ్రులకు మాయమాటలుచెప్పి లక్షల రూపాయల ఫీజులు వసూలుచేస్తూ అడ్మిషన్లు చేస్తున్నారని పేర్కొన్నారు. అదేవిధంగా మండలంలో ఒక బ్రాంచ్ కి పర్మిషన్ మరొక పేరుతో స్కూలు నడుపుతున్నారని తెలియజేశారు. పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలను 10 వేల నుంచి 15 వేల రూపాయల వరకు విద్యార్థుల తల్లిదండ్రులకు అమ్ముతున్నారని వారు మండిపడ్డారు. నిబంధనలకు విరుద్ధంగా పాఠశాల పేరుతో ముద్రించిన పుస్తకాలు అమ్మకూడదని నిబంధనలు ఉన్నప్పటికి వాటిని కార్పొరేట్ విద్యాసంస్థలు తుంగలో తొక్కుతున్నాయని మండిపడ్డారు. ప్రభుత్వం నిర్ణయించిన ఫీజులు వసూలు చేయకుండా నిబంధనలకు విరుద్ధంగా ఐకాన్, సెమీ రెసిడెన్షియల్, ఒలంపియాడు, టెక్నో ఇలా రకరకాల పేర్లు ఏర్పాటుచేసుకొని ఒక్కో గ్రూప్ కి ఒక్కొక్క విధమైన ఫీజుచొప్పున విద్యార్థుల తల్లిదండ్రుల నుండి లక్షలరూపాయలు దోపిడీ చేస్తున్నారని పేర్కొన్నారు. ఇంత బాహాటంగా దోపిడీ జరుగుతున్న సంబంధిత విద్యాశాఖ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం వారి నిర్లక్ష్యానికి నిదర్శనం. తక్షణమే జిల్లాలో ఉన్న కార్పొరేట్ విద్యాసంస్థలకు ఒక అధికారిని నియమించి విద్యాసంస్థలన్ని సందర్శించి ముందస్తు అడ్మిషన్లు చేస్తున్న వాటిపైన, అలాగే అనుమతులు లేకుండా నడుపుతున్న విద్యాసంస్థల పైన పాఠశాల పేరుతో పుస్తకాలు ముద్రించి వేలరూపాయలు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపైన, అనుమతులు లేకుండా నడుపుతున్న వారిపై పాఠశాల బస్సులు అతివేగంగా నడుపుతున్న వాహన చోదకుల మీద కూడా నిఘా ఉంచాలని విద్యాసంస్థలపైన తక్షణమే చర్యలుతీసుకొని విద్యార్థుల తల్లితండ్రులను ఫీజుల దోపిడీనుంచి కాపాడాలని విద్యార్థి విద్యార్థిని తల్లిదండ్రులు విజ్ఞప్తి చేశారు.





## అంగరంగ వైభవం గా నాభిషిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం

**గజ్వేల్ నియోజకవర్గం (ప్రజాక్షేత్రం):** వర్గల్ మండలం అవుసులోనిపల్లి గ్రామంలో నాభి శిలా విగ్రహ ప్రతిష్టా మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ నేటి నుంచి కొనసాగుతున్న ఉత్సవాలలో భాగంగా ఆదివారం రోజున యంత్ర, నాభిషిలా విగ్రహ ప్రతిష్ట మహోత్సవం కన్నుల పండుగ నిర్వహించామని తెలిపారు. చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ఈ మహోత్తర కార్యక్రమంలో పాల్గొని స్వామి అనుగ్రహం పొందారని, అలాగే భక్తులందరూ తీర్థప్రసాదాలు స్వీకరించాలని కోరారు. గ్రామ దేవతలను కొలుచుకుంటామని అన్నారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో,అష్ట ఆయురారోగ్యాలతో ఉండాలని, స్వామివారిని కోరడం జరుగుతుందని అన్నారు. ఈ మహోత్సవం అత్యంత వైభవంగా నిర్వహించడం జరుగుతుందని సంతోషం వ్యక్తం చేశారు. నాభిషిలా విగ్రహా ప్రతిష్టా మహోత్సవానికి సహకరించిన దాతలకు, గ్రామంలో ఉన్న ప్రతి కుటుంబానికి, ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని, సకాలంలో వర్షాలు పడి పంటలు సమృద్ధిగా పండాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్గనైజర్ టీం సభ్యులు, మహిళలు, చిన్నారులు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.



## భక్తులకు కోరిన కోరికలు తీరుస్తూన్న పురాతనమైనా శ్రీ రాంపూర్ హనుమాన్

**ఆలయ నిర్వాహకులు గుంటి బిక్షపతి**

**గజ్వేల్ నియోజకవర్గం (ప్రజాక్షేత్రం):** భక్తులు కోరిన కోరికలు తీరుస్తూ కొంగుబంగారమై విరాజిల్లుతున్న అతి పురాతరమైన హనుమాన్ దేవాలయమని, హనుమాన్ అనుగ్రహంతో అందరూ బాగుండాలని గ్రామ ప్రజల సహకారంతో ధ్వజస్తంభ పునప్రతిష్ట మహోత్సవం అందరి సహాయ సలహాలతో నిర్వహించడం జరిగిందని ఆలయ నిర్వాహకులు గుంటి బిక్షపతి అన్నారు. ములుగు మండలం శ్రీ రాంపూర్ గ్రామంలో హనుమాన్ దేవాలయం ముందర ధ్వజ స్తంభ పున ప్రతిష్ట మహోత్సవం కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో హోమం నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు మహా అన్నప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు గుంటి బిక్షపతి మాట్లాడుతూ భక్తులకు స్వామివారి ప్రేమ, కృప కటాక్షాలు పొందారని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుంటి బిక్షపతి, గుంటి సత్యానారాయణ, జాజాల బాలయ్య గుంటి శ్రీనివాస్, గుంటి నరసయ్య, బి.రాజు, సదేశ్, శంకర్, శేఖర్, లింగ బాల్ నర్సయ్య, తేలు శ్రీనివాస్, దానయ్య, శ్రీకాంత్, శ్రీరాంపూర్ గ్రామస్తులు, యువకులు, మహిళలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాల విక్రయాలపై ఉక్కుపాదం

- **నకిలీ విత్తనాలను అరికట్టేందుకు పోలీస్ కమిషనరేట్ లో టాస్క్ ఫోర్స్ ఏర్పాటు**
- **అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్ష**
- **నకిలీ విత్తనాలతో రైతులను మోసం చేయాలని చూస్తే సహించం**
- **నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేస్తాం**
- **పోలీస్ కమీషనర్ డాక్టర్ బి. అనురాధ**



**సిద్దిపేట అర్బన్ (ప్రజాక్షేత్రం):** ధనార్జనే ధ్యేయంగా కొంతమంది అక్రమార్కులు ప్రముఖ బ్రాండెడ్ కంపెనీల విత్తనాల పేరుతో నకిలీ విత్తనాలు, కొన్ని కంపెనీలు కాలం చెల్లిన విత్తనాలను రీసైక్లింగ్ చేసి కొత్త విత్తనాలు అని చెప్పి రైతులకు అమ్మడం తీరా అవి సరైన దిగుబడి రాక రైతులు నష్టపోతున్నారు. రైతులు నకిలీ, కల్తీ విత్తన ముఠాల బారిన పడకుండా మేలు రకం విత్తనాలు విక్రయించే విధంగా నకిలీ, కల్తీ విత్తనాలు స్మగ్లింగ్ పై ఉక్కుపాదం మోపాలని రాష్ట్ర ప్రభుత్వం, డీజీపీ ఆదేశాల మేరకు నకిలీ విత్తనాలను అరికట్టేందుకు సిద్దిపేట కమిషనరేట్ పరిధిలో పోలీసు అధికారులు అప్రమత్తతో సమాచారాన్ని సేకరించి కఠినంగా వ్యవహరించడం జరుగుతుందని సీపీ తెలిపారు. వానాకాలం సాగు చేసేందుకు రైతులు సన్నద్ధమవుతున్న సమయంలో నకిలీ వితనాలను విక్రయించేందుకు కొందరు ప్రయత్నాలు చేయడం జరుగుతుంది. వారిని అరికట్టడంలో భాగంగా వ్యవసాయ శాఖ, టాస్క్ ఫోర్స్, ఇతర ప్రభుత్వ శాఖల సిబ్బందితో కలిసి సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ టాస్క్ ఫోర్స్ బృందాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఈ బృందాలు రైతులను మోసం చేసే, నకిలీ విత్తనాలను సరఫరా చేసే వారిని గుర్తించి వారిపై గతంలో కేసులు నమోదైన వారిపై నిఘా ఏర్పాటు చేసి సమాచారం సేకరించి వారిపై కఠినంగా చట్టప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. సిద్దిపేట జిల్లా పరిధిలో విత్తన, ఎరువుల దుకాణాలను, గోడౌన్లను ఆకస్మికంగా తనిఖీలు, అనుమానం వచ్చిన విత్తనాల శాంపిల్స్ వెంటనే పరీక్షలకు పంపించడం, రవాణా వాహనాలను కూడా ఆకస్మిక తనిఖీలు చేయడం జరుగుతుంది. లైసెన్స్ లు లేకుండా వ్యాపారం చేసే వారిపై, నకిలీ విత్తనాలు విక్రయించే వారిపై కూడా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాల జారీ చేయడం జరిగింది. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందేలా చర్యలు ప్రభుత్వ అనుమతి పొందిన సంస్థల నుంచి విత్తనాలను వినియోగించేలా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. నకిలీ విత్తనాలు ఇతర రాష్ట్రాల నుంచి రాకుండా సరిహద్దు ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి అక్రమ రవాణాను జరిగే ప్రాంతాలు, మార్గాలను గుర్తించి ఆకస్మిక తనిఖీలు చేయడంతోపాటు నకిలీ, కల్తీ విత్తనాల అక్రమ రవాణాను, సరఫరా నిరోధించేందుకు ఇన్ఫార్మర్ వ్యవస్థను పటిష్టం చేయడం జరిగిందిని నకిలీ విత్తన అక్రమార్కులపై పీడియాక్ట్ అమలు చేయడానికి వెనుకడుగు వేయమని హెచ్చరించారు. నకిలీ విత్తనాలు కలిగి ఉన్న రైతులకు అమ్మడానికి ఎవరైనా ప్రయత్నించిన వెంటనే డయల్ 100, సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ కంట్రోల్ రూమ్ నెంబర్ 8712667100, సిద్దిపేట టాస్క్ ఫోర్స్ అధికారుల నెంబర్లు 8712667445, 8712667446, 8712667447 లకు సమాచారం అందించాలని సూచించారు. సమాచారం అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

# నడి గడ్డ రైతులు ఇథనాల్ ఫ్యాక్టరీని ఎందుకు వ్యతిరేకిస్తున్నారు?



గద్వాల అంటే తెలియని తెలుగు ప్రజానీకం అంటూ లేదు. ఈ గద్వాల పేరు అరుంధతి చలన చిత్రంతో ప్రపంచమంతా మారుమోగిపోయింది. ఆ చలన చిత్రంలోని విలన్ అయితే గద్వాల్ కి రా, అనే పవర్ ఫుల్ డైలాగ్ యావత్ తెలుగు ప్రజానీకానికంతా సుపరిచయమే. అయితే ఇప్పుడు మనం కూడా ఈ వ్యాసంలో గద్వాల్ కి వెళ్తున్నాం. విద్వత్ గద్వాల్ అని గద్వాల ప్రాంతానికి పేరు. ఈ గద్వాల ప్రాంతానికే "దో ఆబ్ "అని కూడా మరొక పేరు ఉంది. "దో ఆబ్" అనగా రెండు నదుల మధ్య ప్రాంతమని అర్థం, గద్వాలకు ఉత్తర భాగంలో కృష్ణ నది, దక్షిణాన తుంగభద్రా నదులు వెలశాయి. ఈ రెండు నదులు సోమశిల దగ్గర సంగమేశ్వర కూడలి ప్రాంతంలో కలుసుకుంటాయి. ఈ రెండు నదుల మధ్య ఉన్న ప్రాంతం వ్యవసాయానికి అనుబంధంగా సారవంతమైన ఎర్ర మట్టి నేలలు, నల్ల మట్టి నేలలను కలిగి ఉంది. ఈ ప్రాంతంలో పత్తి, చెరుకు, వరి బార్లీ, బీట్ రూట్, మినుములు, శనగ, ఇతర రకాల కాయగూరలు, మరియు అన్ని రకాల పంటలు సమృద్ధిగా పండుతాయి. మూడు కాలాల పాటు చక్కటి వాతావరణాన్ని కలిగి ఉండి జీవవైవిద్యానికి తోడ్పడుతున్న ప్రాంతం ఇది . ఈ ప్రాంతంలోనే పెద్ద ధన్వాడ గ్రామం ఉంది. ఇది గద్వాల్ దక్షిణ ప్రాంతానికి తుంగభద్రా నది ఒడ్డున ఉన్న చిట్టచివరి గ్రామం. ఈ గ్రామ జనాభా దాదాపు 4 వేల వరకు ఉంటుంది. ఈ గ్రామంలో సబ్బండ వర్ణాల వాళ్లు ఐకమత్యంగా నివసిస్తూ ఉంటారు. అయితే ఈ గ్రామంలో ఉన్న భూముల పైన పెట్టుబడిదారుల కన్ను పడింది. దీనికి స్థానికంగా ఉన్నటువంటి గుత్తేదారులు కొందరు సహకరించారు. దాదాపు ఈ తతంగం అంత రెండున్నర సంవత్సరాల కిందట ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్ చట్టం ద్వారా దేశంలో తొమ్మిది ఇథ నాల్ ఫ్యాక్టరీలను నెలకొల్పాలని గెజిట్ ను కూడా విడుదల చేసింది. ఈ తొమ్మిది ఫ్యాక్టరీలకు సంబంధించిన అనుమతులు 9 శాఖల నుండి తీసుకోవాల్సి ఉంది. అయితే మిగతా 6 మాత్రం ఉత్తర భారతదేశానికి తరలిపోగా కేవలం మూడు మాత్రమే దక్షిణ భారతదేశానికి తరలివచ్చాయి. ఆ తరలివచ్చిన మూడు ఫ్యాక్టరీలు అదిలాబాద్ జిల్లా దిలావర్ పూర్ లోనూ, చింతనూర్ లోనూ, పెద్ద ధన్వాడ గ్రామంలోనూ ఏర్పాటు చేయాలని సంకల్పించ తలపెట్టారు. ఈ మూడు ప్రాంతాల్లో వీటిని ఏర్పాటు చేయడానికి గల కారణం ఏమిటంటే? దిలావర్ పూర్ అదిలాబాద్ జిల్లాలోని గోదావరి నది ఒడ్డున ఉంటుంది. చింతనూర్ నారాయణ పేట జిల్లాలో కృష్ణానది ఒడ్డున ఉంటుంది. ఇక నడి గడ్డ ప్రాంతంలో పెద్ద ధన్వాడ గ్రామం తుంగభద్రా నది ఒడ్డున ఉంటుంది. ఈ ఫ్యాక్టరీలను ఏర్పాటు చేయాలంటే నీళ్లు పుష్కలంగా ఉండాలి. పారిశ్రామిక విప్లవం శరవేగంగా అభివృద్ధి చెందుతున్న భారత దేశంలో పరిశ్రమలన్నీ కూడా నది పరివాహక ప్రాంతాలలో వెలిశాయి. నూతన పరిశ్రామిక చట్టం ప్రకారం 9 రకాల నియమ నిబంధనను పాటించాల్సి ఉంటుంది. ఇవేవీ పాటించకుండా కేంద్ర ,రాష్ట్ర ప్రభుత్వాలు కమీషన్లకు కక్కుర్తి పడి, లాలూచీ పడి పెద్ద ధన్వాడ గ్రామంలో ఈథ నాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి అన్ని రకాల అనుమతులను జారీ చేశారు. ఇందుకు స్థానిక నాయకులైనటువంటి చల్లా వెంకట్రామ రెడ్డి గారు, ఇతను ప్రస్తుతం ఈ ప్రాంతం నుండి ఎమ్మెల్సీగా చలామణి అవుతున్నారు, ఆయన అణుంగు అనుచరుడు ప్రస్తుత అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు గారు కూడా కమిషన్ల కక్కుతికి లోనై ఈ ఫ్యాక్టరీని పెద్ద ధన్వాడ గ్రామంలో ఏర్పాటు చేయాలని సంకల్పించారు. గ్రామ శివారు భూములలో ఫ్యాక్టరీని ఏర్పాటు చేస్తున్నారని విషయం తెలియగానే రైతులు పెద్ద సంఖ్యలో పోగయ్యారు. దాదాపు పది గ్రామాల నుండి రైతులు తరలివచ్చారు. పెద్ద ధన్వాడ, మాన్ దొడ్డి, పచ్చర్ల, తుమ్మిళ్ల, పెద్ద తాండ్రపాడు, తనగల, రాజాపురం, ముండ్ల దీన్నే, చిన్న ధన్వాడ, పులికల్లు, మొదలైన గ్రామాల నుండి ప్రజలు తరలి వచ్చి అక్కడ ఏర్పాటు చేసి ఉన్న టెంట్లను పీకి వేసి కంటైనర్ ఇంటిని ధ్వంసం చేశారు. అక్కడ ఉన్న సామాగ్రి కి చితి పెట్టి వేశారు. ఇంతలో స్థానికంగా ఉన్న రాజోలి పోలీస్ స్టేషన్ నుంచి పోలీస్ సిబ్బందికి సమాచారం అందగానే అక్కడి స్థానిక రాజోలి పోలీస్ స్టేషన్ కు చెందిన ఎస్సై గారు జగదీశ్వర్లు తన పరివారంతో వచ్చి పరిస్థితిని అదుపులోకి తీసుకోబోయాడు. అది సాధ్యం కాలేదు. విషయాన్ని జిల్లా ఎస్పీకి తెలియజేయడం ద్వారా పెద్ద సంఖ్యలో భద్రత బలగాలు పెద్ద ధన్వాడ గ్రామాన్ని చుట్టుముట్టాయి. అప్పటికే పరిస్థితి అదుపులోకి వచ్చి ఉంది. ఈ దుర్ఘటనకు బాధ్యులుగా గుర్తించిన దాదాపు 20 మంది రైతులను అరెస్టు చేశారు. గద్వాల జిల్లాలో స్థానికంగా ఉన్నటువంటి న్యాయస్థానం అరెస్టు చేసిన 20 మంది రైతులలో కేవలం 10 మందిని మాత్రమే రిమాండ్ కు తరలించింది. ఇదంతా తీక్షనంగా పరిశీలిస్తూ వచ్చినటువంటి స్థానిక రాజకీయ నాయకులు చల్లా వెంకట్రామి రెడ్డి గారు ,స్థానిక ఎమ్మెల్యే విజయుడు గారు వచ్చి కంటి తుడుపు చర్యగా అక్కడి పోలీస్ సిబ్బందితో వాగ్వాదానికి దిగారు. రాయలసీమ ప్రాంతానికి చెందిన బడా పెట్టుబడి దారి, మరియు గాయత్రి ఫ్యాక్టరీ పేరు మీదుగా తొమ్మిది రకాల అనుమతులను ఇథనాల్ ఫ్యాక్టరీ కి ఇప్పించిన స్థానిక రాజకీయ నాయకులకు ఈ సందర్భంగా రైతులు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉంది. ఈ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడం కోసం పర్సంటేజీల లెక్కన ముడుపులు ముట్టాయని స్థానిక ప్రజలు ఆరోపిస్తున్నారు. ఆ ముడుపుల విషయంలో రాజీ కుదరక చల్ల వెంకట్రామిరెడ్డి వర్గంలోని కొందరు అనుచరులు ఈథనాల్ ఫ్యాక్టరీ వ్యతిరేకిస్తున్నారని కూడా ఇక్కడి రైతులు వాపోతున్నారు. దీని వెనక రాజకీయ డ్రామా కచ్చితంగా ఉంది. ఈ ప్రాంతంలోని ప్రజలు బడుగు, బలహీన, వర్గాలకు చెందినటువంటి వారు, రాజకీయాలకు, సామాజిక నిర్మాణాలకు, విప్లవోద్యమాలకు దూరంగా ఉంటున్నటువంటి ప్రజలు, నీ భాంచాన్ నీ కాల్మొక్త దొర అనే అసహాయ సూరులు ఉన్నటువంటి గ్రామం అది. ఈ గ్రామంలో రైతుల్లో ఇంత చైతన్యం పరిడవిల్లడానికి గల కారణాలను ఇప్పుడు మనం తెలుసుకుందాం!

పెద్ద ధన్వాడ రైతులు మరియు చుట్టుముట్టు ఉన్న గ్రామాల రైతులు రాజకీయాలకు అతీతంగా కడుపు మండి, ఆవేదన ,విచారాన్ని ,దుఃఖాన్ని వ్యక్తం చేస్తూ ఈథనాల్ ఫ్యాక్టరీ పై తిరుగుబావుట ఎగరవేశారు. కడుపు మండి చేస్తే దాన్ని న్యాయం అంటారు. ఆకలి కోసం చేసే తిరుగుబాటును పోరాటం అంటారు. హింస జరిగిన చోట ప్రతి హింస జరుగుతుంది. ఈ ప్రతిహింసనే న్యాయం అంటారు. నడి గడ్డ రైతులు న్యాయం కోసం పోరాటం చేశారు అనిపిస్తుంది. వాళ్ల పోరాటం న్యాయమైనది, ఈ ప్రాంత రైతులు, కూలీలు, ప్రజలు, సామాజిక ఉద్యమకారులు, సబ్బండ వర్ణాలకు చెందిన పీడిత ప్రజలు, ఈ పోరాటంలో పాల్గొనడం సామాజిక విప్లవ బావుటను, సామాజిక విప్లవ చైతన్యాన్ని ప్రతిఫలిస్తోంది. కల్లాకపటం లేని కూలీలు, రైతులు, తమ భూములు ఫ్యాక్టరీ నిర్మాణంలో కోల్పోతున్నామని, ఒకవేళ ఫ్యాక్టరీ ఏర్పడినట్లయితే జల కాలుష్యం, వాయు కాలుష్యం, భూ కాలుష్యం, మూలంగా తమ మనుగడకు ప్రమాదం ఏర్పడుతుందని. కాస్తో, కూస్తోఉన్న భూములు కూడా ఫ్యాక్టరీ ఆధీనంలోకి వెళ్లిపోతాయని, తమకు తమ తర్వాత వచ్చే వారసత్వానికి మనుగడ కష్ట సాధ్యమవుతుందని అక్కడి రైతులు, కూలీలు ఆలోచించారు. ఇక్కడి రైతులకు తెలియదు. ఈ ఫ్యాక్టరీ వెనకల బడాబాబుల కుట్రలు దాగి ఉన్నాయని, ఈ ఫ్యాక్టరీ నిర్మాణం కోసం పర్సంటేజీల వాటాలు పంచుకున్నారని, అవి తేలకనే వాళ్ల అనుచర గణంతో ఈ ఫ్యాక్టరీ పై దాడులు చేయించారని, అసలు విషయం తెలియని కొంతమంది అమాయక రైతులు ఇది నిజమని భావించి ఆవేశంతో ,అక్రోషంతో, హృదయ వేదనతో అక్కడి టెంట్లను అక్కడి కంటైనర్ ఇంటిని ధ్వంసం చేసి తగలబెట్టి వేశారు. పాచికలు వేసింది ఒకరు, ఆ పాచికల వలలో చిక్కుకొని విలవిలలాడుతున్నది మాత్రం అమాయక రైతులు, వ్యవసాయ పనులు చేసుకునే రైతులకు, కూలి పనులు చేసుకునేటువంటి వ్యవసాయ కార్మికులకు అగ్రవర్ణ పెట్టుబడిదారీ కుట్రలు, కుతంత్రాలు అర్థం చేసుకోలేకపోయారు. ఫలితంగా అమాయకులైన పదిమంది రైతులు రిమాండ్ ను ఎదుర్కోవాల్సి వచ్చింది. పర్సంటేజీలా లెక్క తేలనటువంటి అగ్రవర్ణ, భూస్వామ్య ,పెట్టుబడి దారి వ్యవస్థలకు చెందిన అనుచర గణాలు ఎవరైనా న్యాయస్థానం విధించిన రిమాండ్ కు తరలి వెళ్లారా ఆలోచించండి? నడిగడ్డ రైతులరా? ఇక్కడ ఎవరి లాభం కోసం, ఎవరు కుట్రలు పన్నారు. ఎవరు బోనులో ఇరుక్కున్నారు? అన్నది నడిగడ్డ ప్రజానికం ఆలోచించాలి? ఇంకెన్నాళ్లు ఈ అగ్రవర్ణ కుట్రలు, దోపిడి వర్గల కుతంత్రాలు, అమాయక రైతులను కటకటాల పాలు చేసినటువంటి నాయకులు ఎవరు? నడిగడ్డ ప్రాంత రైతులది న్యాయబద్ధమైన కోరికనే దీన్ని అడ్డుపెట్టుకొని పర్సంటేజీ ల కోసం కుట్రలు కుతంత్రలకు లేవదీశారు. గద్వాల్ ప్రాంతానికి చెందిన స్థానిక రాజకీయ నాయకులు అంటే అతిశయోక్తి కాదేమో?

దోపిడి వర్గాల వట వృక్షాన్ని కూల్చే సైన్యాధ్యక్షత పాత్ర పోషించారు. నడిగడ్డ ప్రాంత రైతులు, అగ్రవర్ణ భూస్వామ్య పెట్టుబడిదారుల కుట్రలను పటాపంచాలు చేశారు. పెద్ద ధన్వాడ గ్రామంలోనే ఇథనాల్ ఫ్యాక్టరీ ఎందుకు ఏర్పాటు చేయాలనుకుంటున్నారో ఈ పెట్టుబడిదారీ శక్తులు. అంటే ఇక్కడ నీరు సమృద్ధిగా లభించడం, తుంగభద్రా నదిపై సుంకేసుల డ్యాం, దానికి అనుకొనే తుంగభద్ర నది పై తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, ఆ తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం యొక్క నీళ్లు నది పై భాగంలోకి పొంగి పొర్లి సమీప గ్రామాల నది పరివాహక ప్రాంతం పై తుంగభద్ర నది లోనే నీటి జలాలు నిల్వ చేయబడి ఉన్నాయి. దీనికి తోడు నిరంతరంగా రాజోలి బండ డైవర్షన్స్ స్కీము నుండి నీటి విడుదల వల్ల నదిలో 365 రోజులపాటు నీళ్లు పుష్కలంగా ఉంటాయి. అందుకొరకే రాయలసీమ ప్రాంతానికి చెందిన పెట్టుబడిదారి గాయత్రి ఈథనాల్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఈ ప్రాంతంలో ఫ్యాక్టరీని కట్టడానికి ముందుకు వచ్చింది. రెండున్నర సంవత్సరాలలో దాదాపు తొమ్మిది రకాల అనుమతుల పత్రాలను సంపాదించుకుంది. ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడంలో నో అబ్జెక్షన్ సర్టిఫికెట్ ను కూడా సృష్టించారు. ఈ సర్టిఫికెట్ స్థానిక రైతుల అనుమతి లేకుండా ఎలా ఇస్తారు? అన్నది ప్రశ్నార్థకంగా మిగిలిపోయింది. ఇథనాల్ ఫ్యాక్టరీనీ నిర్మించి ఈ ఫ్యాక్టరీ నుండి బీర్ ,వోడ్కా విస్కీ, లను తయారుచేసి ఈ ఇథనాల్ ఫ్యాక్టరీని బహుళ జాతి కంపెనీగా సృష్టించాలనేది అగ్రవర్ణాల కుట్ర ఈ కుట్రలో భాగంగానే స్థానిక ఎమ్మెల్సీ చల్ల వెంకట్రామిరెడ్డి గారు, స్థానిక ఎమ్మెల్యే విజయుడు గారు పావులు కదిపారు. ఈ ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణానికి కావాల్సినటువంటి ముడి సరుకులు కూడా పుష్కలంగా లభించే ప్రాంతం పెద్ద దన్వాడ గ్రామం. ఈ ఫ్యాక్టరీ లో బీర్ విస్కీ, వోడ్కా, తయారు చేయడానికి చెరకు మొక్క జొన్న, బార్లీ, బీట్ రూట్ పంటలు అవసరం ఈ పంటలు పండడనికి నడిగడ్డ ప్రాంత నేలలు అనుకూలంగా ఉంటాయి. అందుకొరకే పెట్టుబడిదారుల కన్ను ఈ ప్రాంతం పై పడింది. చెరకు పిప్పి నుండి వచ్చే మొలాసిస్ ద్వారా ఈథనాల్ ను కూడా తయారుచేస్తారు. దీన్ని అంతరిక్ష రంగంలో వాహక నౌకలకు ఇంధనం గా వాడుతారు. ఇది అత్యంత ఖరీదైన ఇంధనం ఈ ఇంధనం నుండే వేలకోట్ల రూపాయలను ఆర్జించవచ్చు అనేది అగ్రవర్ణ పెట్టుబడిదారీ వ్యవస్థ యొక్క కుట్ర. అదేవిధంగా విమానయాన రంగంలో కూడా దీన్ని ఇంధనం గా వాడడం జరుగుతుంది. అందుకొరకే ఈ ఫ్యాక్టరీ నిర్మాణం అటు కేంద్ర ప్రభుత్వానికి ఇటు రాష్ట్ర ప్రభుత్వానికి అత్యంత ప్రతిష్టాత్మకమైనది. నడిగడ్డ ప్రాంతా నేలలలో చెరుకు విపరీతంగా పండుతుంది. మేలు రకమైన రసంతో కూడుకున్న మొదటి రకం చెరుకు దిగుబడి లో ఈ నేల ప్రసిద్ధి చెందింది. అదేవిధంగా బార్లీ పంటకు కూడా అత్యంత ఆమోదయోగ్యమైన నేలలు ఈ ప్రాంతంలో విరివిగా ఉన్నాయి. బీట్ రూట్ పంటకు ఇక్కడి ఎర్ర నేలలలో దిగుబడి ఎక్కువ కాబట్టి ఫ్యాక్టరీ నిర్మాణం అయితే ఒప్పంద ప్రతిపాదికన ఈ ప్రాంత రైతులు వీటినే పండించాల్సి వస్తుంది. తినడానికి వరి క తట్టుకోవడానికి బట్టలను ఇచ్చే పత్తి పంటలు, కూరగాయలు, కాలక్రమేనా కనుమరుగైపోతాయి. అసంఘటిత రంగమైన వ్యవసాయంపై ఆధార పడ్డ రైతు కూలీలు కొన్ని వేలమంది వ్యవసాయానికి దూరమై నీరాశ్రయులై వలస వెళ్లిపోవడం జరుగుతుంది. ప్రక్కనే ఉన్న తుంగభద్ర నదిలో ఉన్న నీటిని వాడుకోవడం వల్ల అటు సుంకేసుల డ్యాం కు, ఇటు తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకానికి నీళ్లు కరువైపోతాయి. దీనికి తోడు వాయు కాలుష్యం, భూ కాలుష్యం, జల కాలుష్యం, వల్ల పశువులలో, పక్షులలో మనుషులలో, ఉత్పరివర్తనాలు జరిగి జన్యు సంబంధిత రోగాలు వచ్చే అవకాశాలు ఉంటాయి. ఈ ఫ్యాక్టరీ నుండి వెదజల్ల పడే పొగలో కాడ్మియం, ఆర్సెనిక్, వంటి ప్రమాదకర మూలకాలు ఉంటాయి. ఇవి శ్వాసకోశనాళాల పైన తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయి. ఈ గాలిని పీల్చిన మనుషులకు అస్తమా, ఉబ్బసం వంటి రోగాలు వస్తాయి. వీటి మూలంగా మానవాళి మొత్తం విపరీతమైన దగ్గుకు లోనవుతుంది. ఈ దగ్గు తీవ్రంగా మారిపోతే క్షయగా పరిణమిస్తుంది. చూస్తూ ఉండగానే నాలుగైదు సంవత్సరాల లో ఈ ప్రాంత ప్రజలంతా కూడా రోగాల బారిన పడతారు. ఈ ఫ్యాక్టరీ వ్యర్థ జలాలను భూగర్భంలోకి వదలడం వల్ల పక్కనే ఉన్న తుంగభద్రా నదిలోకి భూగర్భం గుండా ఇంకిపోయి తుంగభద్రా నది జలాల్లో కలుస్తాయి. ఆ జలాలలో ఉన్న జలచరాలు కావచ్చు. ఆ నీటిని తాగిన ప్రజానీకం కావచ్చు. వ్యాధుల బారిన పడే అవకాశం పుష్కలంగా ఉంటుంది. నీళ్లు, నేల, పంటలు, అన్ని కాలుష్య కారకం అయిపోతాయి. ప్రమాదకర వాయువులు గాలిలోకి వెదజల్లబడతాయి. స్థానికంగా గృహ అవసరాలకు వినియోగించుకునే కరెంటు ఉత్పత్తి మొత్తాన్ని ఫ్యాక్టరీకే కేటాయించవలసి వస్తుంది. అప్పుడు జనావాసాలలో ఉండే ఇండ్లలో మాత్రం గాఢాంధకారం నెలకొంటుంది. అభివృద్ధి వెనకాల అపాయం పొంచి ఉంది. ఈ అభివృద్ధి జనావాసాల మధ్యన కాదు. బీడు పడ్డ భూముల మధ్యన జరిగితే బాగుంటుంది. పెట్టుబడిదారులకు కావచ్చు, గుత్తేదారులకు కావచ్చు, నీటి వినియోగానికి అవసరమయ్యే ఖర్చును ఎక్కువ మొత్తంలో భరించాల్సి వస్తుంది అన్న దురాలోచననే పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీని ఏర్పాటు చేయడానికి ముందుకు వచ్చారు. ప్రస్తుతం సమాజంలో పారిశ్రామిక రంగం సాధించిన ప్రగతి అంతా ఇంతా కాదు. పరిశ్రమల ఏర్పాటును నేను వ్యతిరేకించడం లేదు. ఈ పరిశ్రమను అర్థసూస్క ఉష్ణ మండల ప్రాంతంలోను, ప్రభుత్వ బంజరు భూములలో ఏర్పాటు చేస్తే ప్రభుత్వానికి, పెట్టుబడిదారులకు వచ్చిన నష్టం ఏమిటి? అని నేను ఈ సందర్భంగా ఈ వ్యాసంలో ప్రశ్నిస్తున్నాను. తీక్షనంగా ఆలోచించినట్టయితే పారిశ్రామిక విప్లవం ఇంగ్లాండులో మాన్ చెస్టర్ లో ప్రారంభమైంది. దీంతో ప్రపంచం వేగంగా అభివృద్ధి చెందింది. అంతే వేగంగా మానవ సంబంధాలు మంట కలిసిపోయాయి. కొన్ని లక్షల చెట్లు నరికి వేయబడ్డాయి. భూమండలం పైన కాలుష్యం పెరిగిపోయింది. ఓజోన్ పొర బలహీనంగా తయారైపోయింది. క్లోరో ఫ్లోరో కార్బన్ ల దాటికి ఆ ఓజోన్ పొరను ఇప్పటికి కూడా పూడ్చుకోలేకపోతున్నాం. పరిశ్రమలకు నీళ్లను ఎక్కువగా వాడడం వల్ల నదులన్నీ ఎండిపోయాయి? వ్యవసాయం కుదేలైపోయింది. కుటీర పరిశ్రమలు అంతరించిపోయాయి. కులవృత్తుల ఉనికి నీ కోల్పోయాం. పట్టణీకరణ వేగంగా జరిగింది. మానవ సంబంధాలలో ప్రేమ, ఆప్యాయత, అనురాగం, దాతృత్వం, సోదర భావన, విశ్వ మానవ సౌభ్రాతృత్వం వంటి విలువలన్నీ నశించిపోయి మానవుడు స్వార్థపరుడిగా మారిపోతున్నాడు. ఆప్యాయతలు, అనురాగాలు లేని ఈ పారిశ్రామికీకరణ మనకెందుకు ఒకవేళ పెద్ద ధన్వాడ గ్రామంలో ఇథనాల్ ఫ్యాక్టరీ గనక నిర్మాణం జరిగి ఉత్పత్తి మొదలైనట్టయితే ఆ బక్క చిక్కిన రైతుల దీనావస్థకు బాధ్యులెవరు? ఆ రైతుల భూములకు జవాబుదారితనంగా ఎవరు వ్యవహరిస్తారు? పచ్చని పంటలు పండే ఆ గ్రామ నేలల్లో కాలకుట విషయాన్ని నింపుతామంటే అక్కడి రైతులు ఎలా ఒప్పుకుంటారు? తరతరాలుగా ఆ నేలను నమ్ముకొని బతుకిడుస్తున్న బీద, బిక్కి, సన్నకారు రైతులు, కూలీలు, వ్యవసాయ కార్మికులు ఎలా ఒప్పుకుంటారు? ఫ్యాక్టరీ నిర్మాణానికి రూపొందించిన చట్టాలు పచ్చని పంట పొలాల్లో ఫ్యాక్టరీని కట్టమని చెబుతున్నాయా? ఈ సందర్భంగా ప్రతి నడిగడ్డ రైతు ఫ్యాక్టరీ నిర్మాణానికి అవసరమయ్యే అనుమతులు, విధివిధానాలు, రూపకల్పన గురించి తెలుసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఇందుకు నేను నడిగడ్డ ప్రాంతవాసిగా నావంతు నేను సహకరిస్తాను. నేను కూడా ఈ ఫ్యాక్టరీ వచ్చినట్టయితే బాధ్యుడను అవుతాను. వ్యాసకర్తగా నాది కూడా పెద్ద తాండ్రపాడు గ్రామమే అని మీకు తెలియజేస్తున్నాను. పెద్ద తాండ్రపాడు గ్రామానికి కూడా ఈ ప్రమాదం పొంచి ఉంది. నడిగడ్డ లో ఉన్న ప్రతి పల్లెలో ఉన్న మేధావులు, విద్యార్థులు, సామాజిక విప్లవకారులు, అందరూ సంఘటితం అవ్వాల్సినటువంటి పరిస్థితి ఏర్పడింది. మనందరం చేయి చేయి కలుపుదాం. మేదో మథనం చేసి కాలకూట విషయాన్ని వెదజల్లే ఇథనాల్ ఫ్యాక్టరీ నిర్మాణాన్ని వ్యతిరేకిద్దాం. పెట్టుబడిదారీ వ్యవస్థ, అగ్రవర్ణాల కుట్రలను ఎండగడదాం!

**వర్ధిల్లాలి! వర్ధిల్లాలి!**
**బహుజనుల ఐక్యత వర్ధిల్లాలి!**

**రచన**
**డా.జి. భాస్కర్ యాదవ్.**
**ప్రొఫెసర్ ఉస్మానియా విశ్వవిద్యాలయం.**
**హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం.**



# విశాఖపట్నం మెట్రో రైల్ నిర్మాణానికి నిధుల సమీకరణపై ప్రభుత్వం ఫోకస్..!

**ప్రజాక్షేత్రం, విశాఖపట్నం :**

విశాఖపట్నం మెట్రో రైల్ నిర్మాణానికి నిధుల సమీకరణపై ఏపీ ప్రభుత్వం ఫోకస్ పెట్టింది. ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులు, మెట్రో కార్పొరేషన్ అధికారుల బృందం విశాఖలో పర్యటిస్తోంది. డబుల్ డెక్కర్ మోడల్ లో మూడు ఫేజ్ లలో చేపట్టే ఈ ప్రాజెక్ట్ కోసం సుమారు 14వేల కోట్లు ఖర్చు అంచనా వేశారు. ఈ మెట్రో ప్రాజెక్ట్ మూడు కారిడార్లలో 46.23 కి.మీ మేర మెట్రో వస్తుంది. నిర్మాణ వ్యయంలో రాష్ట్ర ప్రభుత్వం 20 శాతం భరిస్తుంది. మిగిలిన మొత్తం కేంద్రం సహాయం, ప్రవేట్ రుణంగా సమకూర్చుకోనుంది.

ఇందు కోసం KFW, AFD, ADB, NDB, AIIB, జైకా వంటివి సంస్థలు పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. ఈ నేపథ్యంలో ఏషియన్ డెవలప్ మెంట్ బ్యాంక్ ప్రతినిధులు బృందం క్షేత్ర స్థాయి పరిశీలనకు వెళ్ళింది. మెట్రో రైల్ కార్పోరేషన్ ఎండీ రామ కృష్ణారెడ్డి స్వయంగా మెట్రో ప్లానింగ్, స్టేషన్ ల నిర్మాణం, వయ బులిటీపై బ్యాంక్ ప్రతినిధుల కు వివరిస్తున్నారు. వైజాగ్ మెట్రో తొలి దశలో 46.23 కి.మీల మేర మూడు కారిడార్లు నిర్మాణానికి ప్లాన్ చేస్తున్నారు అధికారులు. ఇందులో మొదటి కారిడార్ విశాఖ స్టీల్ ప్లాంట్ నుంచి కొమ్మాది వరకు దాదాపు 34.4కి.మీల మేర, అలాగే గురుద్వార్ నుంచి పాత పోస్ట్ ఆఫీస్ వరకు 5.08కి.మీల మేర రెండో కారిడార్, ఇక చివరిగా తాటిచెట్ల పాలెం నుంచి చినవాల్తేరు వరకు 6.75 కి.మీల మేర మూడో కారిడార్ నిర్మాణం పనులు చేపట్టనున్నారు.



# అమరావతిని నాశనం చేయాలని చూస్తున్నారు: కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు

**ప్రజాక్షేత్రం, ఢిల్లీ:**

అమరావతి రాజధాని మహిళలపై సాక్షి ఛానెల్‌లో అసభ్య వ్యాఖ్యలను కేంద్ర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు ఖండించారు. ఎన్నికల్లో ప్రజలు బుద్ధి చెప్పినా వైకాపా నేతల్లో మార్పు రాలేదన్నారు. మహిళల పై జగన్‌కు గౌరవం లేదన్న ఆయన.. అమరావతి నగరాన్ని నాశనం చేయాలని చూస్తున్నారంటూ మండిపడ్డారు.

**ఇదేం జర్నలిజమో.. కొమ్మినేని చెప్పాలి**

మహిళలను తూలనాడటం ఎలాంటి జర్నలిజమో కొమ్మినేని చెప్పాలని మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. జగన్ మనస్సాక్షికి వెకిలి చేష్టలు, ద్వంద్వార్థాలు జోడించడమేనా జర్నలిజం అని విరుచుకుపడ్డారు. కృష్ణంరాజు వ్యాఖ్యలను తప్పని చెప్పి చేతులు దులుపుకొన్నారన్న ఆయన.. ఛానెల్ యాజమాన్యంతో మాట్లాడి క్షమాపణ ఎందుకు చెప్పించలేదు?అని నిలదీశారు.

# నేను చంపలేదు.. నన్నే కిడ్నాప్ చేశారు



- **హనీమూన్ హత్య కేసు నిందితురాలు సోనమ్**

**ప్రజాక్షేత్రం, జాతీయం:**

హనీమూన్‌లో భర్తను హత్య చేసిందన్న ఆరోపణలపై అరెస్టయిన సోనమ్ రఘువంశీ కేసులో మరిన్ని విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఈ కేసులో తాను నిందితురాలిని కాదని ఆమె పోలీసు విచారణలో చెప్పినట్లు సమాచారం. తనను కిడ్నాప్ చేశారని ఆమె తెలిపినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి.

''ఈ కేసులో నేను నిందితురాలిని కాదు. నన్ను ఎవరో కిడ్నాప్ చేశారు. ఆ తర్వాత గాజీపుర్‌లో వదిలేసి వెళ్లిపోయారు. అక్కడినుంచే నేను మావాళ్లకి ఫోన్ చేశా'' అని సోనమ్ విచారణలో వెల్లడించినట్లు తెలుస్తోంది. గాజీపుర్‌లోని ఓ హోటల్ వద్ద నుంచి ఆమెను పోలీసులు అరెస్టు చేసిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని హోటల్ సిబ్బంది కూడా తెలిపారు. తన ఫోన్ నుంచే ఆమె వాళ్ల కుటుంబసభ్యులతో మాట్లాడినట్లు చెప్పారు.

**ఆ 'బాయ్‌ఫ్రెండ్' ఎవరు..?**

ఈ కేసులో సోనమ్ బాయ్‌ఫ్రెండ్‌గా అనుమానిస్తున్న రాజ్ కుశ్వాహ్ అనే వ్యక్తిని కూడా పోలీసులు అరెస్టు చేశారు. కుశ్వాహాతో ఆమె తరచూ మాట్లాడుతుందని మృతుడు రాజా రఘువంశీ సోదరుడు మీడియాకు తెలిపారు. సోనమ్ సోదరుడు గౌరవ్ నిర్వహిస్తున్న ఓ కంపెనీలో అతడు అకౌంటెంట్‌గా పనిచేస్తున్నాడు. ఈ కేసులో అరెస్టయిన మరో ఇద్దరు కూడా ఇదే కంపెనీలో పనిచేస్తున్నట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. ఇండౌర్‌కు చెందిన రాజ్ కుశ్వాహ్‌కు సోనమ్‌తో కొంతకాలంగా సాన్నిహిత్యం ఉందని, అతడి ప్లాన్ ప్రకారమే భర్తను హత్య చేసి ఉంటుందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

రాజా రఘువంశీ కుటుంబం మధ్యప్రదేశ్‌లోని ఇండౌర్‌లో ట్రాన్స్‌పోర్టు వ్యాపారం చేస్తోంది. మే 11న అతడికి సోనమ్‌తో వివాహం జరగ్గా.. 20న హనీమూన్ కోసం ఈ నవ దంపతులు మేఘాలయకు వెళ్లారు. ఆ తర్వాత కన్పించకుండా పోయారు. అదృశ్యమైన 11 రోజుల తర్వాత రఘువంశీ మృతదేహాన్ని సోహ్రాలోని ఓ జలపాతం సమీపంలో లోతైన లోయలో పోలీసులు గుర్తించారు. అతడి శరీరంపై కత్తి గాయాలు ఉండటంతో పోలీసులు హత్యగా అనుమానించారు. అనంతరం సోనమ్ కోసం గాలించగా.. ఉన్నట్టుండి ఆమె గాజీపుర్‌లో ప్రత్యక్షమైంది. ఈ కేసులో ఆమె లొంగిపోయినట్లు పోలీసులు వెల్లడించారు.

# ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ..

- **ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ**
- **ఆగస్ట్ 15న మహిళలకు అందుబాటులోకి ఉచిత బస్**
- **ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి**

**ప్రజాక్షేత్రం, ఆంధ్రప్రదేశ్:**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం అని సీఎం చంద్రబాబు నాయుడు చెప్పారు. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తామని తెలిపారు.ఆగస్ట్ 15న ఉచిత బస్ పథకం మహిళలకు అందుబాటులోకి వస్తుందని స్పష్టం చేశారు. ఎమ్మెల్యేలు అందరూ మనసుపెట్టి పనిచేయాలని, పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం అని పేర్కొన్నారు. రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం అని సీఎం తెలిపారు. 175 నియోజక వర్గాల యాక్షన్ ప్లాన్ కార్యాలయాల ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు.

సీఎం చంద్రబాబు మాట్లాడుతూ... 'ప్రపంచంలో యువత ఎక్కువగా ఉన్న దేశం భారత్. బ్రాండింగ్ అనేది ఇప్పుడు చాలా ముఖ్యం. అలానే రాష్ట్రంలో స్వచ్ఛాంధ్ర అమలు చేస్తున్నాం. డీప్ టెక్‌తో టెక్నాలజీ బాగా పెరిగింది. వాట్సాప్ గవర్నెన్స్‌తో ఆన్‌లైన్ సేవలు అందుతున్నాయి. 2 నెలల్లో అన్ని సర్వీస్‌లు వాట్సాప్లో ఉంటాయి. రాబోయే రోజుల్లో డేటా నాలెడ్జ్ టూల్స్ అన్ని రెడీగా ఉంటాయి. ఆదాయం పెరగాలి.. అందరూ ఆరోగ్యం,ఆనందంగాఉండాలి. 26జిల్లాల్లో యాక్షన్ ప్లాన్ విజన్‌డాక్యుమెంట్ తయారు అయింది. 26 జిల్లాల్లో రోడ్ మాప్ మండలాల వారీగా కూడా యాక్షన్ ప్లాన్ రెడీ అయ్యింది' అని చెప్పారు.

'కొన్ని నియోజక వర్గాల్లో పరిస్థితి ఒక్కోలా ఉంటుంది. కొన్ని నియోజక వర్గాల్లో వ్యవసాయం తక్కువ, ఉద్యానవన పంటలు ఎక్కువ ఉంటాయి. కొన్ని జిల్లాల్లో ఆక్వా, డైరీ.. ఇలా అందుబాటులో ఉన్న వాటిని ఉపయోగించుకోవాలి. పరిశ్రమల అభివృద్ధిపై దృష్టి పెట్టాలి. ప్రతి నియోజకవర్గంలో అనుకూలమైన సర్వీస్ సెక్టార్‌కు ప్రాధాన్యత ఇవ్వాలి. హాస్పిటల్, టూరిజం.. ఇలా అన్ని రంగాలపై దృష్టి పెట్టాలి. ఈ నెలలోనే తల్లికి వందనం, అన్నదాత సుఖీభవ ఇస్తున్నాం. ఆగస్ట్ 15న ఉచిత బస్ మహిళలకు అందుబాటులోకి వస్తుంది. సంక్షేమం, అభివృద్ధిపై దృష్టి పెడుతూ ముందుకు వెళ్తున్నాం. P4పై ప్రత్యేక దృష్టి పెట్టాలి. గివ్ బాక్ కల్చర్ పెరగాలి. మనం ప్రజలపై ఇన్వెస్ట్ చెయ్యాలని కోరుతున్నాం. ఎమ్మెల్యేలు మనసు పెట్టి పని చేయాలి. పొలిటికల్ గవర్నెన్స్‌తోనే అభివృద్ధి సాధ్యం. సహజ వనరులు, రోడ్లు, పర్యావరణం, పారిశ్రామిక అభివృద్ధి వంటి వాటిపై ఫోకస్ పెట్టాలి' అని సీఎం చెప్పుకొచ్చారు.

# కిర్రాక్ ఆర్పీ, సీమ రాజాలాంటి వాళ్లపై చర్యలుండవా?

- **కొమ్మినేని అరెస్ట్‌పై అంబటి ప్రశ్న**

**ప్రజాక్షేత్రం, గుంటూరు:**



రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ లేదని.. కూటమి ప్రభుత్వం దానిని అసలే పట్టించుకోదని వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. సీనియర్ పాత్రికేయుడు, రాజకీయ వ్యవహారాల వ్యాఖ్యత కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ నేపథ్యంలో ఆయన సోమవారం మీడియాతో మాట్లాడారు.

కూటమి ప్రభుత్వం అక్రమ కేసుల్లో కొత్త సంప్రదాయానికి తెర లేపింది. కిర్రాక్ ఆర్పీ, సీమ రాజాలాంటిళ్లు దారుణంగా మాట్లాడుతున్నారు. వాళ్లపై ఫిర్యాదులు చేసినా చర్యలు ఉండవు. ఎల్లో చానెల్స్ దారుణంగా మాట్లాడుతున్నాయి. అయినా పట్టించుకోరు. సీనియర్ పాత్రికేయులు కొమ్మినేని అరెస్ట్ అప్రజాస్వామికం. చంద్రబాబు ఆయనపై కక్ష గట్టారు. కొమ్మినేనిని దారుణంగా తిడుతున్నా పోలీసులు పట్టించుకోవడం లేదు. పోగేసుకొచ్చిన జనాలతో సాక్షి ఆఫీస్ మీద జరిపారు. మరి దీనిని ఏమనాలి?. ఇది ఉన్మాదపు చర్య కాదా?.. అని అంబటి ప్రశ్నించారు.

కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్‌అక్రమం. డైవర్షన్ పాలిటిక్స్‌కు ఇదొక ఉదాహరణ. అన్ని రంగాల్లో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందింది. లేని అంశాన్ని ఉన్నట్లుగా చూపేందుకు చంద్రబాబు,ఆయన అనుకూల మీడియా ప్రయత్నం చేస్తోంది. కొమ్మినేని శ్రీనివాసరావు ఎంతో సీనియర్ జర్నలిస్ట్. చంద్రబాబు తప్పుల్ని ఖండించే ప్రయత్నం చేసినందుకు ఎన్టీవీపై ఒత్తిడి తెచ్చి కొమ్మినేని లైవ్ షో ఆపేశారు. కొమ్మినేనిని తీసేస్తేనే ఛానల్ ప్రసారాలు కొనసాగిస్తామని హెచ్చరించారు. ఎన్టీవీలో తీసేస్తేనే కొమ్మినేని సాక్షిలో చేరారు.

తన డిబేట్‌లలో కొమ్మినేని నిక్కచ్చిగా మాట్లాడతారు. మా సామాజికవర్గమై మమ్మల్నే విమర్శిస్తావా అని కొమ్మినేని పై చంద్రబాబు కక్ష కట్టాడు. టివి5,ఏబీఎన్ లో జరిగే డిబేట్లకు ఆ ఛానల్ యాజమాన్యాలు బాధ్యత వహిస్తాయా?. తోటి జర్నలిస్ట్ ఒకడు 'ఒరేయ్' అని సంభోదిస్తాడు. ఏ కుక్క బిస్కెట్లు తిని మాట్లాడుతున్నారు టీవీ5,ఏబీఎన్‌లో?. కృష్ణంరాజు వ్యక్తం చేసిన అభిప్రాయం తప్పు కావొచ్చు. దానికి ఛానల్‌కి, కొమ్మినేనికి ఏం సంబంధం?. చంద్రబాబు దేశంలోని అన్ని మీడియాలను మభ్యపెట్టినా... సాక్షిని మభ్య పెట్టలేకపోయాడు. అందుకే సాక్షి పై కక్ష కట్టి బురద జల్లుతున్నాడు.

చంద్రబాబు ప్రేమ అమరావతి రైతుల మీద కాదు...అమరావతిలో తాను దోచుకునే భూముల మీద. జగన్ మోహన్ రెడ్డి, భారతిపై చాలా దారుణంగా పోస్టులు పెట్టిన వాళ్ల పై చర్యలు లేవు. నేనే స్వయంగా కిరాక్ ఆర్పీ,సీమ రాజా మీద ఫిర్యాదు చేశా.. కనీసం పట్టించుకోలేదు. కానీ కొమ్మినేని వంటి వారిని మాత్రం హైదరాబాద్ వెళ్లి అరెస్ట్ చేశారు. ఇదెక్కడి ధర్మం?.

బెయిల్ రాకుండా చేసేందుకే కొమ్మినేని పై ఎస్సీ,ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టారు. సాక్షి ఛానల్‌ను ఆపాలని చంద్రబాబు, కాంగ్రెస్ కలిసి కుట్రలు పన్నారు. కేసులు పెట్టి ఛానల్ ను ఆపాలని ప్రయత్నించారు...కానీ తట్టుకుని సాక్షి నిలబడింది. టీవీ ఛానల్స్ లో కొన్ని వందల డిబేట్లు నడుస్తాయి...దానికి ఆ ఛానల్ ను బాధ్యుల్ని చేస్తారా?. సాక్షి కార్యాలయాల పై దాడులు చేస్తారా.

ఒక పథకం ప్రకారం మొదట టీడీపీ, తర్వాత లోకేష్, ఆ తర్వాత చంద్రబాబు, ఆ వెంటనే పవన్ కళ్యాణ్ ట్వీట్ చేస్తారు. నేనూ అనేక డిబేట్లలో పాల్గొన్నా. డిబేట్లకు వచ్చిన వ్యక్తులు మాట్లాడితే ఆ ఛానల్స్ కు ఆపాదిస్తారా?. రాష్ట్రంలో చేయాల్సిన పనులు చాలా ఉన్నాయ్. కానీ కొమ్మినేని అరెస్ట్ ఒక్కటే తమకు ముఖ్యమైన పనిలాగా చంద్రబాబు పనిచేస్తున్నారు. చంద్రబాబు చాలా దారుణమైన కార్యక్రమానికి పూనుకున్నారు.

బాధ్యత కలిగిన టీడీపీ నాయకులు కూడా సాక్షి కార్యాలయం పైకి దాడులకు వెళతారు. సాక్షి కార్యాలయాలపై దాడులకు జనాన్ని పోగేసుకొచ్చారు. సందుదొరికింది కదా అని సాక్షి పైనో మరో కార్యాలయం పైనో దాడులు చేయడం కరెక్టేనా?. ఇలాగైతే సమాజం ఎటుపోతుంది. మాకూ వ్యతిరేకంగా ఉన్న మీడియాలకు కార్యాలయాలున్నాయ్ కదా!. అక్రమ కేసులుపెట్టి అరెస్ట్ చేస్తారు, జైల్లో వేస్తారు అంతకంటే ఏం చేయగలరు?. ఇప్పటికే చాలామందిని జైల్లో పెట్టారు కదా. పరిపాలన చేతకాని వారే ఇలా అరెస్టులతో కాలక్షేపం చేస్తారు. అరెస్టుల పైన పెట్టిన శ్రద్ధ ప్రజల సమస్యల పై పెడితే బాగుంటుంది అని అంబటి రాంబాబు చంద్రబాబుకి హితవు పలికారు.

# తొక్కిసలాట ఘటన నుంచి పాఠాలు నేర్చుకున్నాం: డీకే శివకుమార్

**ప్రజాక్షేత్రం, ఢిల్లీ: :**

ఐపీఎల్‌లో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు విజయోత్సవం వేళ బెంగళూరు చిన్నస్వామి స్టేడియం వద్ద జరిగిన తొక్కిసలాట పెను విషాదం రేపిన విషయం తెలిసిందే. ఈ ఘటనపై కర్ణాటక డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ మరోసారి స్పందించారు. ఈ ఘటనతో రాష్ట్రం ఎన్నో పాఠాలు నేర్చుకుందని అన్నారు.


దిల్లీలో మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌తో సమావేశం పూర్తయిన అనంతరం డీకే మీడియాతో మాట్లాడారు. ''తొక్కిసలాట ఘటనతో రాష్ట్రం ఎన్నో పాఠాలు నేర్చుకుంది. ఇకపై ఇలాంటి తప్పిదాలు జరగకుండా సరైన ప్రణాళికలు రూపొందిస్తాం. బహిరంగ కార్యక్రమాల నిర్వహణ విషయంలో ఓ చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నాం'' అని డీకే పేర్కొన్నారు. ఈ ఘటనకు కాంగ్రెస్ ప్రభుత్వం కారణమంటూ ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపై ఆయన స్పందించారు.

కాగా.. ఆర్సీబీ విజయోత్సవాల వేళ బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వద్ద తొక్కిసలాట ఘటనలో పెను ప్రమాదం జరిగింది. ఈ ఘటనలో 11 మంది ప్రాణాలు కోల్పోయారు. పలువురికి తీవ్ర గాయాలైన సంగతి తెలిసిందే. ప్రతిపక్షాలు కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శల బాణాలు ఎక్కుపెడుతున్నాయి. మరోవైపు, ఆర్సీబీ, ఈవెంట్ మేనేజ్‌మెంట్ సంస్థ డీఎన్ఏ ఎంటర్‌టైన్‌మెంట్ నెట్‌వర్క్స్, కర్ణాటక క్రికెట్ అసోసియేషన్(కేఎస్‌సీఏ) సహా తొక్కిసలాటతో సంబంధం ఉన్న పలువురిపై కేసులు నమోదయ్యాయి.



# చేయని వ్యాఖ్యలకు కొమ్మినేని క్షమాపణలు చెప్పారు: విడదల రజిని

**ప్రజాక్షేత్రం, గుంటూరు:**



రాష్ట్రంలో ఏడాది కాలంగా కూటమి పాలనలో శాంతిభద్రతలు క్షీణించాయని మాజీ మంత్రి, వైఎస్సార్‌సీపీ పీఏసీ మెంబర్ విడదల రజిని మండిపడ్డారు. తాడేపల్లి వైయస్‌ఆర్‌సీపీ కేంద్ర కార్యాలయంలో సోమవారం మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో మహిళలకు రక్షణ లేకుండా పోయిందని, నిత్యం ఏదో ఒక చోట ఆడబిడ్డలపై అఘాయిత్యాలు జరుగుతూనే ఉన్నా ఈ ప్రభుత్వం నిమ్మకునీరెత్తినట్లు వ్యవహరిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్ళించేందుకు డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారని అన్నారు. దీనికి పరాకాష్టే సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్ అని ధ్వజమెత్తారు.

అనంతపురం జిల్లాలో తన్మయి అనే ఇంటర్ విద్యార్థిని కనిపించడం లేదని తల్లిదండ్రులు ఆరు రోజుల కిందట పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ రోజు సదరు విద్యార్థిని దారుణమైన స్థితిలో హింసకు గురై చనిపోయినట్లుగా గుర్తించామని పోలీసులు ప్రకటించారు. పోలీసులకు ఫిర్యాదు అందిన ఆరు రోజుల్లోనే వారు సరైన రీతిలో దీనిపై దర్యాప్తు చేసి ఉంటే, ఈ రోజున తన్మయి అత్యంత కిరాతకంగా హత్యకు గురయ్యేదేనా? పోలీసుల నిర్లక్ష్యం వల్ల సదరు విద్యార్థిని ప్రాణాలు కోల్పోయింది. ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఆమె కోసం గాలించి ఉంటే ఈ దారుణం జరిగి ఉండేది కాదు. ఇది పోలీసుల వైఫల్యం కాదా? దీనిపై అందరూ ప్రశ్నిస్తుంటే, దానిని కప్పిపుచ్చుకునేందుకు అనేక సాకులను తెర మీదికి తీసుకువస్తారు. రాష్ట్రంలో ప్రతి రోజూ ఏడాదిగా ఇలాంటి సంఘటనలు జరుగుతూనే ఉన్నాయి. అదుపుతప్పిన శాంతిభద్రతలను గాడిలో పెట్టే ఆసక్తి ఈ ప్రభుత్వానికి లేదు. ఎవరైనా సరే పోలీస్ స్టేషన్‌కు వెళ్ళి ఫిర్యాదు చేస్తే, స్థానిక ఎమ్మెల్యే నుంచి ఫోన్ వస్తేనే దానిపైన స్పందిస్తున్నారు.

**కొమ్మినేని అరెస్ట్.. దారుణం**

ఈ ప్రభుత్వంలో నిజాయితీ లేదు. ప్రజలకు మేలు చేయాలనే ఆలోచనే లేదు. పోలీస్ వ్యవస్థను చట్టాలకు అనుగుణంగా నడిపించాలనే ఉద్దేశం అంతకంటే లేదు. పాలనా వైఫల్యాల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడానికి నిత్యం డైవర్షన్ పాలిటిక్స్‌కు పాల్పడుతున్నారు. ఇటీవలే సాక్షి టీవీ డిబేట్‌లో ఒక జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను సాక్షిటీవీ యాజమాన్యంతో పాటు వైయస్‌ఆర్సీపీ అందరూ ఖండించారు. దీనిని ఎవరూ సమర్థించడం లేదని చాలా స్పష్టంగా ప్రకటించాయి. అయినా కూడా టీడీపీ దీనిలో రాజకీయాన్ని వెతుక్కుని సాక్షియాజమాన్యాన్ని, వైయస్‌ఆర్‌సీపీని, మాజీ సీఎం వైఎస్ జగన్, ఆయన సతీమణి వైయస్ భారతమ్మను కూడా వివాదంలోకి లాగుతున్నారు. జర్నలిస్ట్ మాట్లాడిన మాటలకు వీరికి ఏం సంబంధం? పదేపదే దీనిని కావాలని రాజకీయం చేస్తున్నారు. ఇందుకోసం మహిళలను అడ్డం పెట్టుకుని టీడీపీ చేస్తున్న వ్యవహారం వల్లే మహిళలకు అవమానం జరుగుతోంది.

చివరికి సీనియర్ పాత్రికేయుడు కొమ్మినేని శ్రీనివాసరావుకు సమాజంలో ఎంతో మంచి పేరు ప్రతిష్టలు ఉన్నాయి. సామాజిక అంశాలపై చక్కని విశ్లేషణను, చర్చను సమాజానికి అందిస్తున్నారు. ఆయనను కూడా ఈ వివాదంలోకి లాగి అరెస్ట్ చేయడం చూస్తుంటే, రెడ్‌బుక్ పాలన పరాకాష్టకు చేరిందని అర్థమవుతోంది. ఏడాది కాలంలో రాష్ట్రంలో రెడ్‌బుక్ పాలన సాగుతోంది. వైయస్‌ఆర్‌సీపీ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు, సోషల్ మీడియా యాక్టివిస్ట్‌లు, చివరికి జర్నలిస్ట్‌ల వరకు ఈ రెడ్‌బుక్ వేధింపులు వచ్చాయి. సాక్షి డిబేట్‌లో సదరు జర్నలిస్ట్ చేసిన వ్యాఖ్యలను కొమ్మినేని వారించారు, తరువాత దానిపై ఆయన క్షమాపణలు కూడా చెప్పారు. అయినా కూడా ఆయనను అరెస్ట్ చేశారంటే తమను ఎవరు ప్రశ్నించినా ఏదో ఒక కేసులో అరెస్ట్ చేస్తామనే భయాన్ని సృష్టించడానికి ప్రయత్నించారు.


**ప్రశ్నిస్తున్న సాక్షిపై చంద్రబాబు కక్షసాధింపు**

ప్రజల గొంతుకగా నిలుస్తున్న సాక్షి మీడియాపై ఈ రోజు దాడులు చేస్తున్నారు. ఏడాది కాలంగా కూటమి ప్రభుత్వంలోని అరాచకాన్ని ప్రశ్నిస్తున్నందుకు చంద్రబాబు సాక్షిపై కక్ష పెంచుకున్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని ప్రశ్నించినందుకు సాక్షిపై కోపం పెంచుకున్నారు. రాష్ట్రంలో అన్ని వర్గాలు అసంతృప్తితో ఉన్నాయి. రాష్ట్రంలో ప్రజా వ్యతిరేక పాలన సాగుతోంది. దీనిని వెలుగులోకి తీసుకువస్తున్న సాక్షిమీడియాపై దాడులకు తెగబడుతున్నారు. ఇదేనా ప్రజాస్వామ్యం? ఏడాది పాలన వైఫల్యాలను నిలదీస్తూ వైయస్‌ఆర్‌సీపీ నిర్వహించిన వెన్నుపోటు దినంకు పెద్ద ఎత్తున ప్రజాస్పందన లభించింది. దీనిని ఓర్చుకలేక డైవర్షన్ పాలిటిక్స్‌లో భాగంగా నేడు అమరావతిపై కించపరిచే వ్యాఖ్యలు చేశారనే వివాదాన్ని సృష్టించారు.

వైయస్‌ఆర్‌సీపీ హయాంలో ఎన్నికల ముందు ప్రకటించిన మేనిఫెస్టోను ఏడాదిలోనే తొంభైశాతం అమలు చేశాం. మహిళల పక్షపాతిగా వైయస్ జగన్ అనేక పథకాలను అమలు చేశారు. మహిళా ఆర్థిక స్వావలంభనకు అండగా నిలిచారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక రంగాల్లో మహిళలను ముందంజలో ఉంచేందుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. మహిళ రక్షణ కోసం దిశాయాప్, దిశా పోలీస్ స్టేషన్‌లను తీసుకువచ్చారు. మహిళల పట్ల అంతటి గౌరవం ఉన్న నాయకుడు వైయస్ జగన్‌పై తప్పుడు ప్రచారం చేస్తున్నారు అని రజిని అన్నారు.

# యుద్ధం ముగించిన పవన్ కళ్యాణ్

సుజీత్ దర్శకత్వంలో పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ నటించిన సినిమా "ఓజీ". తాజాగా ఈ సినిమా నుండి అదిరిపోయే అప్డేట్ వచ్చింది. ఈ సినిమా షూటింగ్ పూర్తయింది అని చిత్రబృందం ప్రకటించింది. ఈ క్రమంలో చిత్ర బృందం ఒక పోస్టర్ ను విడుదల చేసింది. ఈ పోస్టర్ లో "ప్యాకప్ గంభీర... విడుదలకు సిద్ధంకండి.." అని పేర్కొంటూ సెప్టెంబర్ 25న థియేటర్లలో సినిమా విడుదల కానుందని తెలిపింది. ఈ పోస్టర్‌లో పవన్ కళ్యాణ్ రక్తపు మరకలతో కనిపిస్తూ ఆకర్షణీయమైన లుక్‌తో ఆకట్టుకున్నాడు. డీవీవీ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్‌పై డీవీవీ దానయ్య నిర్మించిన ఈ సినిమాలో పవన్ కళ్యాణ్ గ్యాంగ్‌స్టర్ పాత్రలో నటించారు. ప్రియాంక అరుళ్ మోహన్ కథానాయికగా నటిస్తుండగా..బాలీవుడ్ స్టార్ ఇమ్రాన్ హష్మీ, శ్రియా రెడ్డి, అర్జున్ దాస్, ప్రకాశ్ రాజ్ వంటి ప్రముఖులు కీలక పాత్రల్లో నటించారు. తమన్ సంగీతం అందించిన ఈ సినిమా రూ.250 కోట్ల భారీ బడ్జెట్‌తో తెరకెక్కింది.





## ఫెయిల్యూర్‌ను అంగీకరించాలంటున్న బుట్టబొమ్మ

జీవితంలో ఎన్నో హెచ్చుతగ్గులు ఉంటాయని, వాటన్నింటిని సమానంగా స్వీకరిస్తేనే మనంకొత్తగా మారతామని స్టార్ హీరోయిన్ పూజా హెగ్డే అంటున్నారు. ప్రస్తుతం ఈ ముద్దుగుమ్మ తమిళ స్టార్ హీరో విజయ సరసన 'జన నాయగన్' సినిమాలో నటిస్తోంది. ఇటీవల రెట్రో సినిమాలో కనిపించి అందరినీ అలరించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న పూజా.. జీవితంపై ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. "ఈ మధ్య కాలంలో నేను నటించిన 'సర్కస్', 'కిసీ కా భాయ్ కిసీ కీ జాన్', 'దేవా' లాంటి చిత్రాలు బాక్సాఫీసు వద్ద ఆశించిన ఫలితాల్ని ఇవ్వలేకపోయాయి. కొన్నేళ్లుగా నా కెరీర్‌లో విజయం అనే పదానికి నిర్వచనమే మారిపోయిందని తెలుసు. కానీ ఈ దశ నాకు చాలా ముఖ్యమైంది. ఇప్పుడు నా రాబోయే సినిమాలు.. భవిష్యత్తు ప్రాజెక్టులు నేను ఎలాంటి నటిని అనే విషయాన్ని ప్రేక్షకులకు మరోసారి చూపిస్తుందని ఆశిస్తున్నా. నిజం చెప్పాలంటే సినిమా నేపథ్యం నుంచి వచ్చిన నాలాంటి వాళ్లు చాలా మందే ఉన్నారు చిత్రపరిశ్రమలో. వారందరూ అవకాశాలను దక్కించుకోవాలంటే చాలా కష్టపడాలి. ఎన్నో సవాళ్లు, అనుభవాలతో సినీరంగంలో ప్రస్తుతం నేను ఒక స్థాయిలో ఉన్నాను. కానీ ఇంకా సాధించాల్సింది చాలా ఉంది" అని పేర్కొన్నారు."కొన్ని సినిమాల్లోని పాత్రల్లో నటిస్తున్నప్పుడు అందులో జీవిస్తాం. ఆ పాత్రలో మమ్మల్ని మేము ఊహించుకుంటాం. ఒక వేళ అది హిట్ కాకపోతే ఆశ్చర్యానికి గురి కావాల్సిన అవసరం లేదు. ఎందుకంటే మేము నటులం.. విఫలమవ్వడాన్ని కూడా స్వీకరించాలి. ఒక వేళ దాన్ని అంగీకరించకపోతే.. మేము కొత్తగా ప్రేక్షకులకు ఏమి ఇవ్వలేము. కొన్నిసార్లు అంచనాలు పెట్టుకున్న చిత్రాలే బోల్తా పడతాయి. అలా అని ప్రతీసారి పరాజయమే ఎదురవుతుందని చెప్పలేము కదా. అందరి జీవితంలో హెచ్చుతగ్గులు కచ్చితంగా ఉంటాయి" అని చెప్పుకొచ్చారు.

## మణిరత్నంతో పని చేయాలన్నది ఓ కల

స్టార్ డైరెక్టర్ మణిరత్నం గురించి బాలీవుడ్ మిస్టర్ పర్ఫెక్ట్ అమీర్ ఖాన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. తాను మణిరత్నంకు వీరాభిమానిని అని చెప్పారు. అదే విధంగా ఆయనతో కలిసి పని చేయాలన్నది తనకొక కల అని అన్నాడు. తన అప్‌కమింగ్ మూవీ 'సితారే జమీన్ పర్' సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా అమీర్.. మణిరత్నం ప్రస్తావన తీసుకొచ్చడు. "దర్శకుడు మణిరత్నంకు నేను వీరాభిమానిని. ఆయనతో వర్క్ చేయాలని ఎంతోకాలం నుంచి అనుకుంటున్నా. ఇప్పటికే చాలా సందర్భాల్లో ఆయన్ని కలిశాను. ఆయన ఇంటికి కూడా వెళ్లాను. మేమిద్దరం ఎన్నో విషయాల గురించి చర్చించుకున్నాం. మా కాంబినేషన్‌లో 'లజో' అనే సినిమా కూడా ఫిక్స్ చేశాం. అన్ని అనుకున్నట్టే జరిగితే అది ఎప్పుడో ప్రేక్షకుల ముందుకు వచ్చేది. కాకపోతే అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. ఇప్పటికీ ఆయనంటే అభిమానం అలాగే ఉంది. ఆయన వర్కింగ్ స్టైల్ నాకెంతో నచ్చుతుంది. తప్పకుండా ఏదో ఒకరోజు ఆయనతో కలిసి వర్క్ చేయాలనుకుంటున్నా" అని ఆమిర్ ఖాన్ తెలిపారు.



## ఎన్నికైన 24 గంటల్లోనే సునీల్ రాజీనామా

తెలంగాణ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షుడిగా సునీల్ నారంగ్ బాధ్యతలు స్వీకరించింది. ఎన్నికై 24 గంటలు కూడా గడవక ముందే ఆయన ఈ పదవి నుంచి తప్పుకున్నారు. ఈ మేరకు తన రాజీనామా లేఖను అధికారులకు అందించారు. ఆయన తీసుకున్న ఈ నిర్ణయం ప్రస్తుతం తెలుగు సినీ వర్గాల్లో సంచలనంగా మారింది. కొందరి తీరు తనను బాధించాయని ఆయన చేసిన వ్యాఖ్యలు కీలకంగా మారాయి. శనివారం హైదరాబాద్‌లో జరిగిన సమావేశంలో టీఎఫ్‌సీసీకి కొత్తగా ఎన్నికైన పాలక మండలిని ప్రకటించింది. తనని సంప్రదించకుండానే కొందరు ప్రకటనలు ఇస్తున్నారని అందులో ఆయన తెలిపారు. తన ప్రమేయం లేకుండా ఇచ్చిన ప్రకటనలకు తాను బాధ్యుడిని కాదని అన్నారు. ఇలాంటి పరిస్థితుల దృష్ట్యా పదవిలో కొనసాగలేనని స్పష్టం చేస్తూ తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మూడోసారి అధ్యక్షుడిగా సునీల్ నారంగ్, కార్యదర్శిగా శ్రీధర్ సహా 15 మంది ఎగ్జిక్యూటివ్ సభ్యులను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సునీల్ నారంగ్ మాట్లాడుతూ.. థియేటర్ల వ్యవహారంలో ఆ నలుగురు ఎవరూ లేరని, యజమానుల వద్దే వారి థియేటర్లు ఉన్నాయని పేర్కొన్నారు. హీరోలు దేవుళ్లు లాంటి వారని, వాళ్లకు వ్యతిరేకంగా మాట్లాడే సాహసం ఏ ఎగ్జిబిటర్, డిస్ట్రిబ్యూటర్, నిర్మాతలు చేయరని వ్యాఖ్యానించారు. అగ్ర కథానాయకుడు పవన్ కల్యాణ్ తుపానులాంటి వారని, ఆయన సినిమాను ఆపే అధికారం ఎవరికి లేదన్నారు.



## 'పెద్ది'కి రెహ్మాన్ టెన్షన్

రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కుతున్న 'పెద్ది' మూవీ గ్లింప్స్ ఇటీవల విడుదలై సోషల్ మీడియాలో సెన్సేషన్ సృష్టించింది. స్పోర్ట్స్ యాక్షన్ డ్రామాగా రూపొందుతున్న ఈ సినిమాలో ఏ.ఆర్. రెహమాన్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ మ్యూజిక్ అభిమానులను ఉర్రూతలూగించింది. అయితే ఇప్పుడు రామ్ చరణ్ ఫ్యాన్స్ ఒక విషయంలో టెన్షన్ పడుతున్నారు. ఇటీవల విడుదలైన "తగ్ లైఫ్" మూవీకి రెహమాన్ ఇచ్చిన సంగీతం కొంతమంది అభిమానులకు నిరాశ కలిగించింది. "బోరింగ్ మ్యూజిక్" అని కొందరు విమర్శించారు. దీంతో, "పెద్ది" మూవీకి రెహమాన్ ఎలాంటి సంగీతం అందిస్తాడోనని రామ్ చరణ్ ఫ్యాన్స్‌లో ఆందోళన మొదలైంది. "రెహమాన్ మ్యాజిక్ 'పెద్ది'లో పునరావృతమవుతుందా? లేక మరోసారి నిరాశపరుస్తాడా?" అని సోషల్ మీడియాలో చర్చలు జరుగుతున్నాయి



Printed, Published and Owner by K PRAVEEN KUMAR, Printed at M R Publications, #6-31880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Hyderabad, Telangana 500070. Published at H.NO. 2-50 Shankar pally, Ranga Reddy, Hyderabad, Telangana 501203. Editor : K PRAVEEN KUMAR. Phone number 9177920459, email id : prajakshetram1@gmail.com, https://prajakshetram.in, RNI NO. TELTEL/12330